# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

సోమవారం 15, మే 2023 | 16 పేజీలు


# శోభాయమానంగా హిందూ ఏక్తా యాత్ర

హిందువులందరిని ఏకం చేసేందుకే ఏక్తా యాత్ర

కదిలిన కాషాయదండు

యువతలో నయా జోష్

ఏక్తా యాత్రలో పాల్గొన్న అస్సాం సిఎం హిమంత బిశ్వ శర్మ, ఎంపి బండి సంజయ్



2లో..

# శ్రీ ఆంజనేయం.. నమో నమో



- కొండగట్టులో వైభవంగా పెద్ద హనుమాన్ జయంతి
- 2 లక్షల మంది దీక్షపరుల రాక
- సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాల సహాయంతో అంజన్న భక్తులకు ఏర్పాట్లు చేసిన పోలీసులు
- అంజన్న నామస్మరణతో మారుమోగిన ఆలయ పరిసరాలు

మల్యాల, ప్రభాత వార్త: తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆదివారం పెద్ద హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ ఆంజనేయం నమో ఆంజనేయం రామదూత అతులిత బలరామా ఆంజనేయ పుత్ర పవనసుత అనే నినాదాలతో కొండగట్టు ఆలయ పరిసరాలన్ని మారుమోగాయి.

2లో..

# తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జోష్

కోల్‌బెల్ట్ ఏరియా కాంగీయుల్లో నూతన ఉత్సాహం

సింగరేణి బెల్ట్ ఏరియాలో కర్ణాటక ప్రభావం ఉంటుందంటున్న విశ్లేషకులు

11 స్థానాలలో 6 కాంగ్రెస్, 3 బిఆర్ఎస్, టిడిపి, ఎఐఎఫ్‌బి పార్టీలు చెరొక స్థానాలు గెలుచుకున్నాయి



16లో...



























# శ్రీ ఆంజనేయం.... నమో నమో

మొదటి పేజీ తురువాయి..

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంలో ఒకటైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో ఆదివారం పెద్ద హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా జరిగింది. శ్రీ ఆంజనేయం నమో ఆంజనేయం రామదూత అతులిత బలరామా ఆంజనేయ పుత్ర పవనసుత అనే నినాదాలతో కొండగట్టు ఆలయ పరిసరాలన్ని మారుమోగాయి. పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా కొండగట్టుకు రాష్ట్రం నలుమూలలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్ఘఢ్, ఆంధ్రప్రదేశ్ నుండి భక్తులు దీక్ష స్వాములు వేల సంఖ్యలో కొండగట్టుకు తరలివచ్చి శ్రీ స్వామివారిని తరించారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన కొండగట్టు అంజన్న సేవలో ఇప్పటికే సిఎం కేసీఆర్ సందర్శన తో పాటు ఎమ్మెల్సీ కవిత కూడా వచ్చి ఆలయంలో చాలీసా పారాయణంతో పాటు ఆలయ అభివృద్ధి కోసం దిశా నిదర్శనం చేసి పెద్ద హనుమాన్ జయంతిని దేశ నలుమూలల ఖ్యాతి గాంచే విధంగా ఏర్పాట్లు చేయాలన్నా సంకల్పంతో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి, చొప్పదండి ఎమ్మెల్యే ప్రత్యేక శ్రద్ధ వహించి ఆలయ పరిసరాలన్ని



విద్యుత్ దీప అలంకరణతో మెరిసిపోయాయి. కాగా పెద్ద హనుమాన్ జయంతి పురస్కరించుకుని వేలాదిగా దీక్షలు స్వీకరించిన భక్తులు తమ మాల విరమణకు శనివారం రాత్రి సుమారు ఒకటిన్నర లక్షల మంది హాజరై ఆలయంలో తలనీలాలు, మాల విరమణలు జరుపుకున్న అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకున్నట్లు అంచనా, అర్ధరాత్రి ఒకేసారిగా భక్తుల రద్దీ పొటేత్తడం ఆలయ పరిసరాలన్ని నిండిపోయాయి. అంతేకాకుండా ఆదివారం రోజు స్వామివారి జయంతి సందర్భంగా కూడా అనేక మంది ప్రముఖులు, భక్తులు వేల సంఖ్యలో స్వామి వారి దర్శనానికి తరలివచ్చారు. ఆలయంలో మాలవిరమణ క్యూలైన్ రాత్రి నిండిపోగా తెల్లవారుజాము వరకు కూడా మాల విరణ కార్యక్రమం కొనసాగింది. అదే విధంగా కేశఖండనం, కొత్త కొనేరులో పుణ్యస్ధానాలు ఆచరించి శ్రీ స్వామివారి దర్శనానికి కోసం సుమారు 5 గంటల లోపు భక్తులు వేచి చూడాల్సి వచ్చింది. అర్ధరాత్రి వేలాదిగా దీక్ష స్వాములు కొండపైకి పాదయాత్రలతో తరలిరావడం, వాహనాలు చేరుకోవడంతో కొండగట్టు ఆలయ పరిసరాలన్ని రద్ధీమయమయ్యాయి. జిల్లా ఎస్పీ భాస్కర్ అర్ధరాత్రి రెండు గంటల వరకు కూడా కొండగట్టు వద్దనే మకం వేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసుల ఆధ్వర్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.



# ప్రజా సేవ బాటలో సంజయ్‌కుమార్

**- కోరుట్లలో ఐటీ కంపెనీ ఏర్పాటుకు బీజం**

**- నెల రోజుల్లో కంపెనీ ఏర్పాటు.. కొనసాగుతున్న పనులు**

**- కోరుట్ల నియోజకవర్గ యువతకు లబ్ధి - అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**కోరుట్ల, ప్రభాతవార్త:** తన తండ్రి రాజకీయంలో రాణిస్తున్నా.. తాను ఒక డాక్టర్‌గా ఉండి లక్షలాది రుపాయలు సంపాదిస్తున్నా తనను ఒక లోటు వెంటాడింది. ఆ లోటు ప్రజాక్షేత్రంలో ప్రజలకు సేవలందించడమేనని ఒక దృఢమైన సంకల్పం తన మెదడులో బలంగా నాటుకుంది. అనుకున్నదే తడవుగా తాను సైతం తన తండ్రి బాటలో నడుస్తూ అటు రోగులకు సేవ చేయడమే కాకుండా ఇటు కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు సేవలందించడమే ఏకైక లక్ష్యమని ముందుకు సాగుతున్నాడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ కోరుట్ల నియోజకవర్గానికి 4సార్లు ఎమె ్మల్యేగా తన తండ్రి కొనసాగుతూ కోరుట్ల నియోజకవర్గ ప్రజలే తన కుటుంబంగా భావించి నిత్యం ప్రజల్లోనే మెదులుతున్నాడు. తన తండ్రి చేస్తున్న అభివృద్ధి, ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి తాను సైతం నియోజకవర్గ ప్రజల అభివృద్ధే ధ్యేయంగా రాజకీయాలపై దృష్టి సారించాడు. ఈ క్రమంలోనే ప్రజలకు సేవలందించాలని సంకల్పించుకొని కరోనా సమయంలో తాను ఒక డాక్టర్‌గా ముందుకు వచ్చి కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు, విద్యార్థులకు కరోనా టీకాలు, ఆక్సిజన్స్ సిలేండర్స్, పీపీఈ కిట్స్ అందజేశారు. కరోనా వచ్చిన వారి ఇంటికి స్వయంగా వెళ్లి మరి వారికి భరోసా కల్పించి అక్కున చేర్చుకున్నాడు. తాను పనిచేస్తున్న ఆస్పత్రిలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన రోగులు వ్యాధులతో వస్తే వారికి ప్రత్యేక డిస్కౌంట్‌లతో పాటూ రోగికి అన్ని రకాల మౌళిక సదుపాయాలు అందిస్తూ పేరుపొందాడు. తన ఆస్పత్రి వైద్య బృందం, సిబ్బందితో కలిసి కోరుట్ల నియోజకవర్గంలోని 11 ఈఎన్‌టీ క్యాంపులు, రెండు సార్లు క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు, ఒక సారి గుండెకు సంబంధించిన శిబిరం చేపట్టి, అవసరమైన రోగులు ఖరీదైన మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈఎన్‌టీ ద్వారా కోవిడ్‌కు ముందు వెయ్యి మందికి, కోవిడ్ తర్వాత 2వేల 5వందల మందికి చికిత్సనందించి 13వేల మందికి ఓపీడీలు చూశారు. క్యాన్సర్ స్క్రీనింగ్ ద్వారా 50మందికి పైగా రోగులకు గుర్తించి వారికి సైతం మెరుగైన వైద్య సేవలందించడం, ప్రత్యేక సూచనలిస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్నాడు. ఇలా కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు సుపరిచిత వ్యక్తిగా, వైద్య సూచనలందించే వైద్యునిగా అనాధి కాలంలోనే ప్రజాధారణ పొందిన బలమైన నేతగా ఎదిగాడు. కోరుట్లకు ఐటీ కంపెనీ రావడంలో సంజయ్ ప్రత్యేక చొరువ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు సహకారంతో కోరుట్ల నియోజకవర్గ కేంద్రానికి ఐటీ కంపెనీ రావడంలో ప్రత్యేక చొరువ చూపాడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్. పట్టణంలో స్థాపించబడుతున్న వీవీవై








ఇండియా ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే ఐటీ కంపెనీ కోరుట్ల నియోజకవర్గ కేంద్రం కోరుట్లలోని ఒక భవనంలో నెల రోజుల్లో ప్రారంభం చేసేందుకు అన్ని ఏర్పాటు ్ల చేస్తున్నారు. ఈ కంపెనీలో కోరుట్ల నియోజకవర్గానికి చెందిన యువతీ, యువకులకు మాత్రమే ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 16న ఎమె ్మల్యే క్యాంపు కార్యాలయంలో ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు కంపెనీ నిర్వాహకులు ఇంటర్వ్యూస్ చేపట్టనున్నారు. ఇందులో కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్, డాట్ నెట్ డెవలపర్స్, డాటా అనాలైటిక్స్ వంటి మూడు జాబ్‌లకు ఇంటర్వ్యూస్‌లు జరుగనుండగా డిగ్రీ పూర్తైన యువతి, యువకులు కస్టమర్ సర్వీస్ అసోసియేట్స్ జాబ్ కోసం ఇంటర్వ్యూస్‌లో పాల్గొవచ్చని, మిగిలిన రెండు జాబ్‌ల్లో బీటెక్ పూర్తి చేసి వారు అర్హులని వాటికి సైతం ఇంటర్వ్యూస్ ఉండనున్నాయి. ఇట్టి ఇంటర్వ్యూకు హాజరయ్యే ప్రతి వ్యక్తి ఖచ్చితంగా తన ఆధార్ కార్డు తీసుకొని రావాలని, డిగ్రీ, బీటెక్ సర్టిఫికేట్స్ కలిగి ఉండాలి, ఈ ఇంటర్వ్యూస్‌లో హాజరయ్యే నిరుద్యోగ యువత ఆనంద్ (798222805)నెంబర్ ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. జగిత్యాల జిల్లాలోనే ఒక్క ఐటీ కంపెనీ లేదని, కోరుట్ల పట్టణానికి ఐటీ కంపెనీ రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు, నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# శోభాయమానంగా హిందూ ఏక్తా యాత్ర

మొదటి పేజీ తురువాయి..



**కరీంనగర్ ప్రభాతవార్త:** సూర్యుడు ఉన్నంత వరకు హిందుత్వం, సనాతన ధర్మం ఉంటుందని, ఓవైసీ హిందువులను ఎం చేయాలేరని హిమంత బిశ్వ శర్మ అస్సోం సీఎం అన్నారు. కరీంనగర్‌లో ఆదివారం జరిగిన హిందూ ఏక్తా యాత్రలో కాషాయ దండు కథం తొక్కింది. జై హనుమాన్ జై శ్రీరామ్ నినాదాలతో కరీంనగర్ మారుమ్రోగింది. యాత్రలో పాల్గొన్న అస్సాం ముఖ్యమంత్రి హింమంత బిశ్వ శర్మ, బీ జేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌కుమార్ యువతలో జోష్ నింపారు. యువత కేరింతలతో ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. ఎక్కడ చూసినా ఉల్లాసం, ఉత్సాహం, హిందూ ధర్మ రక్షణ లక్ష్యంగా హిందూ సంఘటిత శక్తిని చాటేందుకు బండి సంజయ్ పర్యవేక్షణలో కొనసాగిన హిందూ ఏక్తా యాత్ర విజయవంతంగా ముందుగా సాగింది. ఈ ఏకాయాత్రలో భాగంగా అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. పదేళ్ళ క్రితం అయోధ్యలో రామమందిరం అవుతుందని అని అనుకోలేదని, కానీ ఈ ఏడాది ఆలయ నిర్మాణం పూర్తయ్యిందని పేర్కొన్నారు. 370 అర్టికల్ పోతుందని ఎవరూ అనుకోలేదని, దేశంలో యూనిఫాం సివిల్ కోడ్ రాబోతుంది అని తెలిపారు. భారతదేశం నిజమైన సెక్యులర్ దేశం కాబోతుంది అని పేర్కొన్నారు. తెలంగాణలో రామరాజ్యం రాబోతుందని ధీమా వ్యక్తం చేశారు. అస్సోంలో రూ.98లకే పెట్రోల్ వస్తుంది కాని తెలంగాణలో రూ.108లు ఉందని అన్నారు. అస్సోంలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతం 1వ తేదీన వస్తుందని, తెలంగాణలో ఒకటవ తారీఖున రాదని విమర్శించారు. రూ.50వేల ఉద్యోగాలు కూడా తెలంగాణలో ఇవ్వలేదని,తెలంగాణ ప్రభుత్వం పేరు ఢిల్లీలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది అని తెలిపారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు మధ్యం వ్యాపారం చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ ఎంఐఎంలు ఒకటే అని అన్నారు. బిఆర్ఎస్ వీఆర్ఎస్ తీసుకోవాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. భారతదేశం విశ్వగురు స్థానంలో నిలుస్తుందని పేర్కొన్నారు. ఈరోజు పాకిస్థాన్ పరిస్థితి చూడండి .. హిందూ దేవుళ్ళను నమ్మని వారి పరిస్థితి చూడండి, వాళ్ళ దుస్థితి ఎలా ఉందో చూడండి అని హితవు పలికారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెంబర్ వన్ కాబోతుంది అని పేర్కొన్నారు. మీరు ఒక్కసారి కేరళా స్టోరీ చూడాలి అని ప్రజలకు సూచించారు. హిందూ యువతలను ఉగ్రవాదులుగా ఎలా తయారు చేస్తారో చూపించారని తెలిపారు. లవ్ జిహాద్ అరికట్టేందుకు నేను ప్రయత్నం చేస్తున్నాను అని అన్నారు. ఆరువేల మదర్సాలనూ బంద్ చేయిచాం అని పేర్కొన్నారు. ఓవైసీ నన్ను చూసుకుంటా అని బెదిరించారని,వచ్చే ఏడాది మరో వెయ్యి మదర్సాలనూ మూసివేస్తా అని హెచ్చరించారు. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వెళ్తాను, ఓవైసీ ఇంట్లోకి కూడా వస్తా ఏం చేస్తాడో చూడాలి అని అన్నారు. రజాకర్ రాజ్యం పోవాల్సిన అవసరం ఉంది అని పేర్కొన్నారు. బండి సంజయ్ ఆధ్వర్యంలో పార్టీ ఎన్నికల్లో విజయం సాధించాలని పిలుపునిచ్చారు. తెలంగాణకు మార్పు వస్తుందని, రామరాజ్యం వస్తుందని అస్సాంలో చెప్పానని అన్నారు.



# శ్రీ అభయాంజనేయ స్వామి ఆరవ వార్షికోత్సవ వేడుకలు

ఓదెల,(ప్రభాతవార్త) :

ఓదెల మండలం గూడెం గ్రామంలో శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం ఆరవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువ కథానాయకుడు జార్జిరెడ్డి సినిమా హీరో శ్రీ సందీప్ మాధవ్‌లు రాతి బొమ్మల్లోన కొలువైన శివుడా అంటూ యావత్ ప్రపంచాన్ని కన్నీరు పెట్టించిన సినీ గేయ రచయిత గాయకుడు శ్రీ మిట్టపల్లి సురేందర్..పాటమ్మ తోనే ప్రాణం నాకు చదువులమ్మ రా అంటూ..చదువు యొక్క గొప్పతనాన్ని..యువతరం మనసుకు హత్తుకునే లాగా పాట రాసి.. పాడిన.. శ్రీ రాంబాబు బిఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి,జూలపల్లి జెడ్పిటిసి బొద్దుల లక్ష్మణ్,ఓదెల జెడ్పిటిసి గంట రాముల యాదవ్,బిజెపి పెద్దపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుడు గొట్టె ముక్కుల సురేష్‌రెడ్డి,మాజీ శాసనసభ్యులు బిరుదు రాజమల్లు,ఆలయ ఫౌండేషన్ డిప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్,జుంజుపల్లి ఉమేశ్వర్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి ప్రధాన దాత సరిత, కాటన్ ఇండస్ట్రీస్ అధినేత దొనకొండ మల్లారెడ్డిని సినీ ప్రముఖులు ఘనంగా సన్మానించారు. అలాగే దాతలు నల్ల మల్లారెడ్డి,నల్ల లక్ష్మారెడ్డి,ఒజ్జ కొమురయ్య,తాటికంటి సంపత్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ గోవిందుల ఎల్ల స్వామి వార్షికోత్సవ నిర్వాహకులు ఉప్పుల శ్రీనివాస్, రేగుల సంపత్, కర్ర శ్రీధర్, తిప్పారపు రాజేందర్, చిట్ల రాము, కటుకూరి రాజిరెడ్డి, చింతనిప్పుల స్వామి, ఒజ్జ శ్రీనివాస్, పుప్పాల దేవేందర్, బుడిగ సమ్మయ్య, ఆరెల్లి రవీందర్, బుడిగ సతీష్, బండారి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# అనాథలకు పెద్దన్నగా పెంట రాజేష్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పెద్దపల్లి జిల్లాలో అనాథలకు పెద్దన్నగా సామాజిక సేవకుడు, ఆసరా ఫౌండేషన్ నిర్వాహకుడు డాక్టర్ పెంట రాజేష్ నిలుస్తున్నారు. రామగుండం నియోజక వర్గంలోని సింగరేణి కార్మిక కుటుంబంలో జన్మించిన బడుగు వర్గాల ఆశాజ్యోతి అనాథలకు ఆపద్బాంధవునిగా మారిన రాజేష్ ఆసరా ఫౌండేషన్ ఏర్పాటు చేసి ఎంతో మంది అభాగ్యులకు, అనాథలకు పెద్ద దిక్కువుతున్నాడు. పెద్దపల్లి నియోజక వర్గంలోని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో రెండు వందల ఎనిమిది రోజులుగా నిత్య అన్నదానం చేస్తూ పెద్దపల్లి ప్రజలకు ఆపద్బాంధవుడిగా మారారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో పేద ప్రజల సంక్షేమం కోసం, అనాథల శ్రేయస్సు కోసం అనాథ శరణాలయాల్లో సేద తీరుతున్న అనాథ బాలలు, వృద్ధుల సంక్షేమమే లక్ష్యంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇదే కాకుండా వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేసి, సొంత ఖర్చుతో రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో శ్మశానానికి తరలించడానికి అల్లాడుతున్న పేదల సంక్షేమాన్ని కాంక్షించే వైకుంఠ రథాన్ని సొంత ఖర్చుతో ఏర్పాటు చేసి



వైకుంఠ రాజేషునిగా పేరు తెచ్చుకున్నారు. ఉన్న ఊరికి, పుట్టిన గ్రామానికి ఉన్న దానిలో ఏదైనా చేయాలనే సంకల్పం చిన్న తనం నుంచి కష్టాలను అనుభవించి వచ్చిన వ్యక్తిగా పేద ప్రజల కష్టాలను గుర్తించి ఏదైనా సేవ చేయాలనే సంకల్పాన్ని చిన్న తనం నుంచే పునికి పుచ్చుకొని రాజేష్ పేద ప్రజలందరికీ ఆపద్బాంధవునిగా మారారు. ఇదే కాకుండా రాజేష్ సేవలను గుర్తించిన అనేక సంస్థలు రాజేష్‌కు గౌరవ ప్రదమైన డాక్టరేట్‌ను ఇచ్చి గౌరవించారు. డాక్టరేట్ పొందినప్పటికీ ఎలాంటి గర్వం లేకుండా చిన్న పెద్ద వారిని ఆప్యాయతతో పలకరిస్తూ నేనున్నానంటూ భుజం తట్టి ఇండిపెండెంట్‌గా గత మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించారు. తనకు విజయం సాధించిన ప్రజలను సైతం మరువకుండా తన వార్డులో నిత్యన్నదానాలు నిర్వహించారు. ఇదే కాకుండా పెద్దపల్లి జిల్లా ఒక గ్రామంలో జన్మించిన వ్యక్తిగా పెద్దపల్లి నియోజక వర్గంలో సైతం తాను సేవ చేయాలనే సంకల్పంతో ప్రభుత్వ ఆసుపత్రి ముందు రెండు వందల ఎనిమిది రోజులుగా పేద ప్రజల సంక్షేమం కోసం నిత్యాన్నదానం చేస్తూ అభాగ్యులకు అండగా నిలుస్తున్నారు. ఒకవైపు రాజకీయం, మరోవైపు సేవా దృక్పథం కల్పించుకొని ప్రజల సంక్షేమం కోసం పని చేయడం కొందరికే అరుదు. అందులో డాక్టర్ పెంట రాజేష్ ఒకరు అని అనడంలో సందేహం లేదు. రాజకీయంలో ఉన్న వారు సమాజ సేవ చేయడం అరుదు. ఒక రాజకీయ నాయునిగా, సమాజ సేవకునిగా మారి పెంట రాజేష్ లాంటి వ్యక్తులు చేస్తున్న సమాజ సేవను పలువురు ఆదర్శంగా తీసుకోవాలి.

## ఎలిగేడు ప్రజల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ వితరణ

ఎలిగేడు,(ప్రభాతవార్త) :



నా నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎలిగేడు గ్రామానికి చెందిన కీర్తిశేషులు కట్ల వెంకటరాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారులు ఎలిగేడు గ్రామస్థుల సౌకర్యం కోసం బాడీ ఫ్రీజర్ పార్థివ దేహ శీతలీకరణాన్ని జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య, సర్పంచి బూర్ల సింధూజ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎలిగేడు ఉపసర్పంచి కె.వెంకటేశ్వరరావు, సుల్తాన్‌పూర్ సర్పంచి హర్షణపల్లి వెంకటేశ్వరరావు, ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ బూర్ల సత్యనారాయణ ట్రస్ట్ నిర్వాహకులు పెంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వెంగల్దాస్ అశోక్, కట్ల సత్యనారాయణ,బూర్ల వెంకటేశ్వర్లు, తానుపర్తి సుధాకర్‌రావు, బొంగొని శ్రీనివాస్, శ్రీనివాసరావు, వంగ సత్యనారాయణ, అశోక్, వీరస్వామి, ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ గెలుపు... నేతల సంబురాలు

రామడుగు (ప్రభాతవార్త):

కర్ణాటక రాష్ట్రంలో విధాన సభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డికె శివకుమార్ సారథ్యంలో సంపూర్ణ మెజార్టీ సాధించడం పట్ల కాంగ్రెస్ నేతలు ఆదివారం మండల కేంద్రంలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కుల మతాల పేరుతో చిచ్చుపెట్టి పబ్బం గడుపుకుంటున్న బిజెపి పార్టీకిఅక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారనిఅన్నారు. రాబోయే రోజుల్లో కూడా తెలంగాణ లో ఇదే ఫలితాలు పునరావృతం అవుతాయని, కేంద్రంలో పరిపాలన సాగించే బిజెపి పార్టీకి వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చేదు ఫలితాలు మిగులుతాయని పేర్కొన్నారు. సామాన్యులకు అందని ద్రాక్షగా నిత్యవసర సరుకుల ధరలనుపెంచిన బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని రాష్ట్రంలో నియంత పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఫామ్‌హౌస్‌కే పరిమితం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులుపంజాల శ్రీనివాస్ గౌడ్, కాడే శంకర్, వన్నారం ఎంపిటిసి జవ్వాజి హరీష్, కట్ల శంకర్, బాపిరాజు, జక్కుల బాబు, ఆసిఫ్, కడారి రాజేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు కర్ణ శ్రీనివాస్, తోట రవి, తడగొండ లక్ష్మణ్, పోచయ్య, యూత్ కాంగ్రెస్ నాయకుడు గాదె మాణిక్యం, యూనిస్, లక్ష్మీనారాయణ,సముద్రాల సత్యం, పెంధోట రాజుశేఖర్, యామ రాజన్న, మునిందర్, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మండలములో వివాహ వేడుకలకు హాజరైన ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి

ఎలిగేడు,(ప్రభాతవార్త) :



వీణవంక మండలం లోని దేషాయిపల్లి ఫంక్షన్ హాల్‌లో మల్లారెడ్డి గ్రామానికి చెందిన చిలగాని శ్రీనివాస్ కుమారై వివాహానికి,మండల కేంద్రంలోని దాసారపు వైకుంఠం కుమారై వివాహానికి ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట ఎంపీపీ ముసిపట్ల రేణుక,తిరుపతిరెడ్డి,సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు రఘుపాల్‌రెడ్డి,ఉపసర్పంచ్ భానుచందర్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సైగా తాడవేన శ్రీనివాస్


కాల్వశ్రీరాంపూర్,(ప్రభాతవార్త) :



కాల్వశ్రీరాంపూర్ ఎస్సైగా తగవేన శ్రీనివాస్ ఆదివారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రాజవర్ధన్ మంచిర్యాల జిల్లా భీమారం బదిలీపై వెళ్ళారు. బసంతనగర్ నుంచి బదిలీపై ఎస్ఐ శ్రీనివాస్,కాల్వశ్రీరాంపూర్ రావడం జరిగింది. ఎస్సైగా మంచి పేరున్న రాజవర్ధన్ కేవలం ఎనిమిది నెలల్లోనే బదిలీ కావడం పట్ల మండలములో చర్చ అంశంగా మారింది.

## ఊరూరా హనుమాన్ జయంతి వేడుకలు

పాలకుర్తి, (ప్రభాతవార్త).



మండలంలోని ఊరూరా హనుమాన్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అన్ని ఆలయాల్లో భక్తులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి సింధూరాభిషేకం చేశారు. జిడినగర్‌లో సర్పంచ్ నూర సమ్మయ్య దంపతులు ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కన్నాలలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసాలతక్కళ్లపల్లి ఆంజనేయ స్వామి ఆలయంతోపాటు బుగ్గ రామస్వామి ఆలయంలో కూడా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మంథని మున్సిపల్ చైర్ పర్సన్

ముత్తారం, (ప్రభాతవార్త).



ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఆదివారం జరిగిన ధరణి నరేష్‌ల వివాహ వేడుకల్లో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆమె వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు నాంసాని సమ్మయ్య, శ్రీనివాస్ తదితరులున్నారు.

# కోరుట్ల వార్త

# ఘనంగా పెద్ద హన్మాన్ జయంతి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని ఆనంద్‌నగర్‌లోని శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో పెద్ద హన్మాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఉద్దంటి శ్యామసుందర్‌శాస్త్రి, ఉద్దంటి శ్రీధర్‌సిద్ధాంతి, ఉద్దంటి వేంకటేశ్వరశాస్త్రి, ఉద్దంటి శ్రీకాంత్‌శాస్త్రిలు ఆంజనేయస్వామి మూలవిరాట్టు ప్రత్యేక పూజలు, అభిషేకార్చనలు చేపట్టారు. ఈ వేడుకల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గుంటుక జ్ఞానేశ్వర్-లక్ష్మీబాయి, గాండ్లోజి రాజయ్య, గుంటుక మహేష్, సంగ లింగం, కైరంకొండ సత్యనారాయణ, అన్నం హరీష్, బట్టు శేఖర్, బొండ్ల రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్‌లో...

కథలాపూర్ : మండల కేంద్రంలోని గుంటిపెరుమాండ్లు ఆలయంలో హన్మాన్ భక్తమండలిలతో పాటూ మండలంలోని సిరికొండ పాటూ ఆయా గ్రామాల్లోని హన్మాన్ దేవాలయాల్లో పెద్ద హన్మాన్ జయంతి వేడుకలను ఘనంగా చేపట్టారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

# వినోద్‌కుమార్ కృషితోనే సిరిసిల్లకు పవర్‌క్లస్టర్

**-ఎంపిగా పొన్నం సిరిసిల్లకు ఏం చేశారో చెప్పాలి**

రామడుగు ప్రభాతవార్త:

ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షులు కరీంనగర్ మాజీ ఎంపి వినోద్‌కుమార్ కృషితోనే సిరిసిల్లకు పవర్ క్లస్టర్ రాబోతుందని జై తెలంగాణ ఫౌండేషన్ ఛైర్మెన్ చొప్పదండి నియోజక వర్గ బిఆర్ఎస్ నాయకుడు వివేకానంద పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ సిరిసిల్ల ప్రాంతంలో పవర్ క్లస్టర్ ఏర్పాటు చేయాలని 2016 లో స్పెషల్ మెన్షన్ డిబెట్‌లో అప్పటి పార్లమెంట్ సభ్యులు వినోద్‌కుమార్ చెసిన పోరాటం పలితంగానే పవర్ క్లస్టర్ మంజురౌతున్న సంగతి పొన్నం ప్రభాకర్‌కు తెలియకపోవడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేశారు. సిరిసిల్ల చేనేత కార్మికుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు స్థానిక ఎమ్మెల్యే రాష్ట్రమంత్రి కెటిఆర్ అప్పటి కరీంనగర్ ఎంపి వినోద్‌కుమార్ అప్పటి కేంద్రమంత్రులు స్మృతి ఇరానీ, అరుణ్ జైట్లీలను కలిసిన విషయాన్ని పొన్నం తెలుసుకుని మాట్లాడాలని తీవ్రంగా మండిపడ్డారు. పవర్ క్లస్టర్ ఏర్పాటు చేస్తే ఆ ప్రాంతంలోని సుమారు 40 వేల మంది చేనేత కార్మికుల బతుకులు బాగుపడుతాయని, దానికి సుమారు 100 కోట్ల నిధులు కేటాయించాలని పలు సందర్భాల్లో పార్లమెంటులో వినోద్‌కుమార్ అప్పటి కేంద్ర మంత్రులను విన్నవించిన ఫలితంగానే సిరిసిల్లకు త్వరలో పవర్ క్లస్టర్ మంజూరు అవుతుందనే విషయం పొన్నం ప్రభాకర్ గుర్తెరగాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. చేనేత కార్మికులపైన నిజమైన ప్రేమ, చిత్తశుద్ధి కెసిఆర్ ప్రభుత్వానికి మాత్రమే ఉన్నాయని అందుకోసం దేశంలోనే ప్రప్రథమంగా చేనేత బీమా సౌకర్యాన్ని అందించిన ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం కాదా అని పొన్నంప్రభాకర్‌ను సూటిగా ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన చేనేత బీమా పథకం ద్వారా సుమారు 80 వేల మంది కార్మికులకు బీమా భరోసా కలిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు అప్పులబాధతో ఆత్మహత్యలు చేసుకుంటే చేనేత కార్మికులకు ప్రత్యేక రాయితీ రుణాలు మంజూరు చేసి సిరిసిల్లను అభివృద్ధి చేశామని తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న వ్యక్తిగా చాలా హుందాగా మాట్లాడాల్సిన పొన్నం ప్రభాకర్ సహనాన్ని కోల్పోయి, ఓటమి భయంతో తమ నాయకుడు వినోద్‌కుమార్‌పైన అనవసరంగా బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాడని, వ్యక్తిగత దూషణలు చేయడం సమంజసం కాదని ఇకనైనా దిగజారుడు రాజకీయాలు మానుకొని హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు.

## నూతన కార్యవర్గానికి సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త

బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఇటీవల ఎన్నిక కాగా నూతన కార్యవర్గ సభ్యులను స్వేచ్ఛ సాహితీ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంఆ వారు మాట్లాడుతూ న్యాయవాదుల పాత్ర సమాజసేవలో ఎంతైనా అవసరమన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న, న్యాయవాధిని పెట్టుకొని స్థోమత లేని వారు ఉచిత సహాయాన్ని పొందే అవకాశం ఉందని, చిన్నచిన్న సమస్యలకు మండల న్యాయ సేవ సంస్థలను కానీ జిల్లా న్యాయ సేవ సంస్థలను ఆశ్రయించాలని అంతేకాకుండా సమాజానికి వచ్చిన ఆపదలను నిర్మూలించే బాధ్యత న్యాయవాదులదే అనే అంశాన్ని ప్రస్తావించడంతో పాటూ ఆపదలో ఉన్న అభాగ్యులను ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ అధ్యక్షుడు రాస భూమయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బద్ది నర్సయ్య, బైరి విజయ్, నాయకులు రాచకొండ దేవయ్య, సురేష్, రాజశేఖర్, ఆంజనేయులు మాధురి, ప్రేమ్, ఫసియొద్దీన్, విజయ్‌సాయిలు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ మున్సిపల్ కమీషనర్ అభినయ్

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్ సెలవులో ఉన్నందున తిరిగి విధుల్లో చేరేంతవరకు మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎ.అభినయ్‌కుమార్ ఇంచార్జీ మున్సిపల్ కమీషనర్‌గా బాధ్యతలు అప్పగిస్తూ డైరెక్టర్ ఆఫ్‌మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అభినయ్‌కుమార్ కోరుట్ల ఇంచార్జీ కమీషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు.

## గృహం అభ్యస్ హాబీలో మాతృదినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మాతృ దినోత్సవం సందర్భంగా పెద్దపల్లిలోని గృహం అభ్యస్ హాబీ పాఠశాలలో తల్లులకు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. అనంతరం పోటీల్లో గెలిచిన మాతృమూర్తులకు గృహం అభ్యస్ హామీ పాఠశాల చైర్మన్ లావణ్య శ్రవణ్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులు తమ అమూల్యమైన సమయాన్ని పిల్లలతో కలిసి గడపటం ఆనందం కలిగిస్తుందని అన్నారు. పిల్లలు తమ తల్లులతో కలిసి ఆటలు ఆడటం మరిచిపోలేని అనుభూతిని మిగిలించిందని ఆనందం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని చేయూత

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖనికి చెందిన రేణుక భర్త ఇటీవల మరణించగా, వారి ధీన స్థితిని తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్పందించి చేయూత నందించారు. ఈ మేరకు ఆదివారం రేణుకకు నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యాన్ని కాంగ్రెస్ నాయకుని ద్వారా పంపించి, అందజేశారు.

## చొప్పదండిలో పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు

**- అంగరంగ వైభవంగా పెద్ద హనుమాన్ జయంతి**

చొప్పదండి ప్రభాతవార్త:



పెద్ద హనుమాన్ జయంతి సందర్భంగా చొప్పదండి పట్టణంలోని హనుమాన్ మాలదారణ స్వాములు ఆధ్వర్యంలో నరగడ్డ దగ్గర ఉన్న పాత హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి అబిషేకం నిర్వహించారు. వేద పండితులు వచ్చిన భక్తులుఅందరికి ఆశీర్వాదం ఇచ్చి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలోమేడిచెలిమి చంద్రయ్య, బొడిగె వెంకన్న,భూసారపు రవి, దాడి గోపాల్, అనిల్, సిరిపురం శ్రీమాన్, చిట్టిపల్లి వెంకటేష్, ఎలిగేటి జనార్దన్, బొడిగె సాయికృష్ణ, రాప్లెక్ ప్రకాష్, ముద్దం తిరుపతి, హనుమాన్, సాయి భజన మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం హౌసింగ్ బోర్డు కాలనీలో, ఎల్కలపల్లిలో ఆదివారం వివాహ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వెంట ఆయన సతీమణి మనాలీ ఠాకూర్, కార్పొరేటర్లు మహంకాళి స్వామి, గాదం విజయానంద్, నాయకులు అనుమ సత్యనారాయణ పలువురు నాయకులు ఉన్నారు.

## ఘనంగా శ్రీమార్కండేయ విగ్రహ ప్రతిష్టాపన

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని తాండ్రియాల గ్రామంలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీమార్కండేయ స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు భగవాన్ శ్రీసత్యానంద మహర్షి ఆశ్రమాల పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ ఆచార్య శ్రీహరి తీర్థస్వామి వారి కరకమలములచే ఘనంగా నిర్వహించారు. స్వామివారిని గ్రామంలోని హన్మాన్ ఆలయం నుండి మార్కండేయ స్వామి ఆలయం వరకు మహిళలు, భక్తులు, మంగళ హారతులతో స్వామివారికి ఘనంగా స్వాగతం పలికారు. భక్తులు పొర్లు దండాలు పెడుతూ ఊరేగించారు. అనంతరం స్వామిజీ సత్యానంద మహర్షి గ్రంథమాల పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు సిఎం క్రీడా పోటీలు ప్రారంభం

పాలకుర్తి, ప్రభాతవార్త.

మండలంలోని బసంతనగర్ వర్కర్స్ క్లబ్‌లో సోమవారం ఉదయం సిఎం కప్ క్రీడా పోటీల ప్రారంభోత్సవం జరుగనుంది. ఉదయం 7గంటలకు పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఎంపిడిఓ లలిత కోరారు.

# జగిత్యాల వార్త

# సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ వేడుకలు

**జగిత్యాల,ప్రభాతవార్త :**

తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో సంఘ కార్యాలయంలో ఆదివారం మాతృ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలువురు కుమారులు,కూతుర్లు తమ తల్లులను పట్టు శాలువాలతో,కొత్త బట్టలు,కానుకలతో సన్మానించి ఆశీర్వాదాలు పొందారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ అమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు.పేగు బంధాన్ని పంచి కొంగుచాటున పెంచి భవితకు మార్గం చూపేది అమ్మ అంటూ కీర్తించారు.కొందరు కొడుకులు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ముసలి వాళ్లు కాగానే వృద్ధులు ఆశ్రమానికి తరలిస్తున్నారని,మరి కొందరు కొడుకులు,కోడళ్లు వారిని నిరాదరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లాలో



నిరాదరణకు గురైన వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి ఆర్డీవోల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ట్రిబ్యునల్‌లో కేసులు తమ సంఘం ఆధ్వర్యంలో దాఖలు చేసి పరిష్కరించిన విషయాలను వివరించారు.తల్లితండ్రుల,వృద్ధుల పోషణ చట్టం 2007 ప్రకారం 60 ఏళ్లు దాటిన స్వయం పోషణ లేని వృద్ధులు తమ కుటుంబ సభ్యుల నుంచి,పోషణ ,వైద్య ఖర్చులు,భృతి కోరే హక్కు కల్గి ఉంటారని జిల్లాలో నిరాదరణకు గురైన కేసుల పరిష్కారంలో జిల్లా కలెక్టర్ రవి ఆధ్వర్యంలో జగిత్యాల,కోరుట్ల,మెట్‌పల్లి ఆర్డీవోలు మాధురి, వినోద్‌కుమార్‌లు రాష్ట్రంలో నెంబర్, వన్‌గా నిలుస్తున్నారని అభినందించారు. తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహారావు ఆధ్వర్యంలో తెలంగాణలోని 33 జిల్లాల్లో వృద్ధుల రక్షణ,సంక్షేమానికి రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సహకారంతో తమ సంఘం ప్రతినిధులు కృషి చేస్తున్నారని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ సిటిజన్స్ ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యాక్షుడు సింగం గంగాధర్, మానాల కిషన్,సింగం భాస్కర్, ఎండి.యాకూబ్, వెల్ముల ప్రకాష్, వనమాల సత్య నారాయణ,విద్యాసాగర్,పబ్బా శివా నందం, కరుణ, లత, విజయలక్ష్మి, శ్రీ,మంజరి, అనసూయ పద్మ,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు క్రికెట్ కిట్టు పంపిణీ

**వెల్గటూర్,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా వెల్గటూర్(ఎండపల్లి) మండలం అంబారిపేట గ్రామానికి చెందిన పలువురు క్రికెట్ క్రీడాకారులు కిట్టు కావాలని అదే గ్రామానికి చెందిన



బారాస యువ నాయకులు ఎలుక రాజు యాదవ్‌ను కోరగా ఈ విషయాన్ని భారాస రాష్ట్ర నాయకులు పోనుగోటి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఆయన క్రికెట్ కిట్టును యువ నాయకులు ఎలుక రాజు యాదవ్ ద్వారా క్రీడాకారులకు ఆదివారం అందజేశారు.ఈ సందర్భంగా పోనుగోటి శ్రీనివాసరావుకు గ్రామ క్రీడాకారులు,నాయకులు ఎలుక రాజు యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా వైద్యాధికారి

**చందుర్తి, ప్రభాతవార్త :**



రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన కొంతమంది కుటుంబాలు పెద్దగుట్ట(బడా పహాడ్) దర్శనానికి వెళ్తుండగా నాలుగు రోజుల క్రితం వారు ప్రయాణిస్తున్న డీసీఎం (వ్యాన్) నిజామాబాద్ జిల్లా చందూరు మండల శివారులో బోల్తా పడటంతో తీవ్ర గాయాలు కాగా క్షతగాత్రులు నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి కాగా మానాల బాధితులను జిల్లా వైద్యశాఖ అధికారి(డిఎంహెచ్‌వో) సుమన్ మోహన్‌రావు ఆదివారం పరామర్శించారు. రోడ్లు భవనాలశాఖ మంత్రి ప్రశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి గాయపడడ బాధితుల ఇంటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చందుర్తి వైద్యాధికారి సాయికృష్ణ, మానాల వైద్యాధికారి పావని, సిబ్బంది శిల్ప, రజిత, దీన, కవిత, దివ్య, వాణి, గంగ, సుజాత, జమున తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొత్త మల్లన్న కళ్యాణం

**చందుర్తి, ప్రభాతవార్త :**

రుద్రంగి మండలంలో మానాల గ్రామంలో భీమ్‌నగర్ వెళ్లే దారిలో వెలసిన శ్రీకొత్తమల్లన్న కళ్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారి ఎదుర్కోళ్ళు, కళ్యాణం మహోత్సవం, అన్నదాన కార్యక్రమం జాతర వైభవంగా నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి బావుసాయిపేట సర్పంచి గంగాధర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జక్కు మోహన్, దిలీప్, తూం జలపతి, బాదనేని రాజారాం, వంశీ, కొమ్ముల రవీందర్‌రెడ్డి, బొంబాయి శ్రీను, మల్లేష్, మహేష్, దర్శనాల లింగయ్యతో పాటు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



## తండ్రి జ్ఞాపకార్థం చలివేంద్రం ఏర్పాటు

**వెల్గటూర్,ప్రభాతవార్త :**




జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంగణంలో మండల కేంద్రానికి చెందిన స్వర్గీయ పెద్ది గౌరయ్య జ్ఞాపకార్థం వారి తనయులు పెద్ది శ్రీనివాస్,పెద్ది సురేష్‌లు చలివేంద్రాన్ని ఆదివారం ఏర్పాటు చేయగా స్థానిక సర్పంచ్ మేరుగు మురళీగౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున బాటసారులు,ప్రయాణికులు,ప్రజల దాహార్తి తీర్చే దిశగా తండ్రి జ్ఞాపకార్థం తనయులు చలివేంద్రాన్ని ప్రారంబించడం సంతోషంగా ఉందన్నారు.ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దూరి భరత్ కుమార్,జూపాక కుమార్,గోళి రత్నాకర్,రేనిగుంట ప్రసాద్,రేగొండ రామన్న,రాజు,మహేష్,నరేష్,పాల్గొన్నారు.

## ఊరు మురుగంత ఇంటిచుట్టే

**- మోరి కట్టమని ప్రాధేయపడిన కనికరించని కౌన్సిలర్**

**- ఇంటికెళితే దుర్భాషలాడిన ప్రజాప్రతినిధి తల్లి**

**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :**



ఇది ఓ ఒంటరి మహిళ దీనగాథ... తండ్రి బ్రతికున్నప్పుడు అరగుంట స్థలంలో ఇటుకలతో ఓ రెండు రూములు కట్టించాడు. తండ్రి మరణానంతరం ఆ మహిళ శిథిలావస్థకు చేరిన ఆ ఇంటిలోనే ఉంటుంది. అయితే చంద్రంపేటలోని 12వ వార్డులో కాలనీ నుండి మురుగునీరంతా ఈ మహిళ ఇంటిచుట్టూనే తిరిగి ఈదుల చెరువు కాలువలోకి వెళ్తుంది. మహిళ



ఇంట్లోకి వెళ్లడానికి చిన్నగా ఉన్న మురికి కాలువను కొత్తగా మోరి కట్టిస్తానని జేసీబీతో వెడల్పు చేశారు స్థానిక కౌన్సిలర్. సంవత్సరమైనా మురికి కాలువ కట్టకపోగా నడవడానికి ఓ పైప్ వేయమని ప్రాధేయపడినా కౌన్సిలర్ పట్టించుకోలేదు. ఇంటికి వెళ్లి అడిగితే కౌన్సిలర్ తల్లి నానా దుర్భాషలాడింది. దీంతో మహిళ కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాననడంతో నీ దిక్కున్నచోట చెప్పుకోమని కౌన్సిలర్ ఆమెపై కక్ష పెంచుకున్నాడు. సంవత్సరం క్రితం నిర్మించాల్సిన మురికి కాలువను ఇంతవరకు నిర్మించలేదు. గత వర్షాలకు భారీ వరద పోటుకు ఆమె ఇంటి పునాది రాళ్లు తేలాయి. ఈ విషయంపై మున్సిపల్ అధికారులకు చెప్పినా కూడా పట్టించుకోవడం లేదని తనకు స్థానిక ఎమ్మెల్యే, మంత్రి కేటీఆర్ న్యాయం చేయాలని ఆ మహిళ వేడుకుంటోంది.

## జగిత్యాలలో పది పూర్వ విద్యార్థుల సందడి

**జగిత్యాల,ప్రభాతవార్త :**



జగిత్యాలలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ 1994-95 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం జగిత్యాలలో ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.తమకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను,పాఠశాల సిబ్బందిని ఘనంగా సన్మానించి,జ్ఞాపికలు అందించారు.మృతిచెందిన విద్యార్థులు,ఉపాధ్యాయులకు నివాళులర్పించారు.ఆర్థికంగా వెనకబడిన పలువురికి ఆర్థికసాయం అందించారు.ఈ సందర్భంగా తమ పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆటపాటలతో సందడి చేశారు.

## ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలి

**జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కుందరపు లక్ష్మినారాయణ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జిల్లాలో సెర్ప్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేసి,మిల్లులకు వెంట వెంటనే పంపాలని జిల్లా గ్రామీణాబివృద్ధి శాఖ అధికారి కుందరపు లక్ష్మినారయణ అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య కార్యాలయంలో జరిగిన మార్కెటింగ్ కేంద్రాల సిసిలకు,వివోఏలకు సమీక్ష సమావేశం నిర్వహించారు.రైతు చెల్లింపులకు సంబంధించి టాబ్‌లో కొత్త వర్షన్ 15.4 వచ్చినందున ఆదివారం కేంద్రాల వివోఏలకు బికెలకు శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మినారాయణ మాట్లాడుతూ జిల్లాలో సెర్ప్ ద్వారా 114 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని,ఇప్పటి వరకు 146650 క్వింటాళ్ల ధాన్యం,85 కోట్ల 82 లక్షల విలువగల ధాన్యం కొనుగోళ్లు చేయడం జరిగిందని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించడం జరుగుతుందని అన్నారు.కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న సంబంధిత ఎపియంలకు,డిపియంలకు సమాచారం ఇచ్చి అట్టి సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.రైతులు కూడా మహిళ సంఘాల సభ్యులకు సహకరించాలని అన్నారు.సెంటర్ ఇంచార్జీలు తప్పనిసరిగా వారి వారి కేంద్రాలను నిత్యం సందర్శిస్తూ కొనుగోళ్లు సాఫీగా జరిగేలా చూడాలని,పుస్తకాల నిర్వహణ రైతులకు సంబంధించిన డాక్యుమెంట్లు కూడా సేకరించి టాబ్‌లో జాగ్రత్తగా నమోదు చేయ్యాలని అన్నారు.ఇట్టి సమావేశంలో జిల్లా మార్కెటింగ్ సిబ్బంది,అన్ని మండలాల సెర్ప్ సెంటర్ ఇంఛార్జీలు సిసిలు,వివోఏలు,బికెలు పాల్గొన్నారు.



మెటుపల్లి వార్త



# స్వర్ణకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఏ లబ్ది చేకూర్చలేదు

**-స్వర్ణకారులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి**

**-స్వర్ణకార సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇల్లెందుల కృష్ణమాచారి**

మెట్పల్లి - ప్రభాతవార్త :

స్వర్ణకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఏ లబ్ది చేకూర్చలేదని తెలంగాణ పోరాటంలో స్వర్ణకారులు ముందుండి ప్రొ.జయశంకర్ తెలంగాణ కోసం ఎంతో పోరాడారని శ్రీకాంత్ చారి ప్రాణాలు త్యాగం చేశారని స్వర్ణకారులను ప్రభుత్వం ఆదుకోవాలని స్వర్ణకార సంఘ రాష్ట్ర సంఘ అధ్యక్షుడు విజయమూరు రాఘవచారి కోరారు. ఆదివారం పట్టణంలోని స్వర్ణకార సంఘ భవనంలో రాష్ట్ర స్వర్ణకార సంఘ అధ్యక్షుడు



విజయమూరు రాఘవచారిని స్వర్ణకార సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలల నుండి 11 మంది స్వర్ణకారులు ఆత్మహత్యలు చేసుకున్నారాని దీన్ని ప్రభుత్వందృష్టికి తీసుకెళ్లిన స్పందన లేదని వారికి ప్రభుత్వ ఉపాధి కల్పన కూడా చేయలేదని ఇది ఇలాగే కొనసాగితే తెలంగాణ ప్రభుత్వం పై స్వర్ణకారులు తిరగ బడటం కాయమని ఇకనైనా స్వర్ణకారులకు సబ్సిడితో కూడిన ఋణ సదుపాయం ఇచ్చి వారిని ఆదుకోవాలని ప్రతి వర్గానికి లబ్ది చేకూర్చేలా పథకాలు ప్రవేశపెట్టిన స్వర్ణకారులకు లబ్ది చేకూర్చే పథకం ఏది లేదని దీనిని స్వర్ణకారులు తరుపున ఖండిస్తున్నానని ఇకనైన స్వర్ణ కారులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించి అండగా నిల వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రాగిపెల్లి సతీష్, రాష్ట్ర కార్యదర్శి పోతులూరి చారి, ప్రచార కార్యదర్శి నాగరాజు చారి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇల్లెందుల కృష్ణమాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు వంగ మహేష్, పట్టణ కార్యదర్శి శ్రీరామోజి ప్రవీణ్, తాడూరి శ్రీను, వంగ మహేందర్, తునికి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ రాష్ట్రస్థాయి ర్యాంక్ సాధించిన విద్యార్థినికి భగవద్గీత ప్రదానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండలంలోని సిరిపూర్ గ్రామానికి చెందిన ఎస్ఎపిఎస్‌సిటి ఉపాధ్యాయ సంఘ జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు-హారిక దంపతుల కుమార్తె మణిమాళ ఇంటర్ ద్వితీయ సం. బైపిసిలో వెయ్యి మార్కులకు గాను తొమ్మిది వందల తొంభై మార్కులతో రాష్ట్ర రెండ స్థాయి ర్యాంక్ సాధించడంతో రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యా జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి వెల్పుల స్వామి యాదవ్ సిరిపూర్ శ్రీరామాలయ వద్ద అభినందనలు తెలిపి ఆదివారం భగవద్గీతను ఆమెకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖిరాలు అవరోధించాలని, జాతీయ భావాలు కల్గిన డాక్టర్‌గా తయారై ప్రజలకు సేవ చేయాలని కోరారు. రాష్ట్రస్థాయిలో రెండవ స్థాయి రెండవ ర్యాంక్ సాధించడం గ్రామానికి హర్షణీయం అని తెలిపారు.

## ఇబ్రహీంపట్నం మండలం బంద్ ప్రశాంతం

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లాలో ఎస్సై అనిల్‌పై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆదివారం అఖిల భారత యాదవ సంఘం చేపట్టిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. ఇటీవల ఆర్టీసి బస్‌లో జరిగిన సంఘటన నేపథ్యంలో ఒక వర్గానికి పూర్తిగా మద్దతు తెలిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అఖిల భారత యాదవ సంఘ ఇబ్రహీంపట్నం మండలాధ్యక్షుడు రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం బంద్‌ను నిర్వహించగా మండలంలోని యాదవ సంఘ సభ్యులు, వ్యాపారస్థులు, ప్రజలు స్వచ్ఛంగా బంద్‌ను పాటించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలందరూ సహకరించాలని సుల్తానాబాద్ ఎస్ఐ విజేందర్ అన్నారు. దేవపూర్ పోలీస్ స్టేషన్ నుంచి సుల్తానాబాద్‌కు బదిలీపై ఆదివారం వచ్చి ఎస్ఐగా ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం ఉక్కుపాదం మోపుతామని, అపరిచిత వ్యక్తుల పట్ల పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ నిరంతరం పని చేస్తాయని అన్నారు. సమస్యలేమైనా ఉంటే ప్రజలు నేరుగా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ విజేందర్‌కు పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## బీడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

బీడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ బీడి సంఘ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చితివేర్ కిష్టయ్య డిమాండ్ చేశారు. ఆదివారం నిర్వహించిన తెలంగాణ బీడి రాష్ట్ర సమావేశంలో ఈఎస్ఐ బోర్డు మెంబర్ రాధాకృష్ణజి తో రాష్ట్ర నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు ఈఎస్ఐ ద్వారా కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. ఈఎస్ఐ అప్రూల్ సంబంధించి డాక్టర్‌తో చర్చించారు.కార్మికుల సమస్యలను పరిష్కరించి న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, శివయ్య, చంద్రమౌళి, రాజిరెడ్డి, కొండల్ రెడ్డి, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ ఏక్తాయాత్రకు బయల్దేరిన మెట్‌పల్లి మండల బిజెపి శ్రేణులు

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో నిర్వహిస్తున్నటువంటి హిందూ ఏక్తాయాత్రకు మెట్‌పల్లి మండల బిజెపి శ్రేణులు ఆదివారం వాహనంలో బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు మంచాల శివ, భోగ గంగాధర్, మారు జనార్ధన్, గంట రాజేశ్వర్, మహేష్ యాదవ్, ఆలిశెట్టి రమేష్, నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

గోదావరిఖని టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూమారేడుపాక సమీపంలో రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పురాణం సారయ్య (28) అనే వ్యక్తి ఆదివారం ఉదయం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. సారయ్యకు గత రెండు సంవత్సరాల క్రితం రాజేశ్వరి (26) అనే అమ్మాయితో వివాహం జరిగిందని తెలిపారు. అతిగా మద్యానికి బానిస కావడంతో విసిగిపోయిన కుటుంబ సభ్యులు మానుకోవాలని చెప్పినా వినకపోవడంతో ఇటీవలనే అతని భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రామగిరి మండలంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

రామగిరి-ప్రభాతవార్త



కర్ణాటక ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందిన సందర్భంగా రామగిరి మండలం లోని సెంటినరి కాలని తెలంగాణ చౌరస్తా లో కాంగ్రేస్ శ్రేణులు బాణసంచా పేల్చి, స్వీట్లు పంపిని చేసి గెలుపు సంబరాలు జరుపు కున్నారు. ఏఐసీసీ కార్యదర్శి, కర్ణాటక రాష్ట్ర ఇంచార్జి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు కర్ణాటక రాష్ట్రం లో ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరించి 2023 కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎలక్షన్ లో కాంగ్రేస్ పార్టీ ఘనవిజయం సాధించిన సందర్భంగా రామగిరి మండలం సెంటినరి కాలని తెలంగాణ చౌరస్తా లో కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు జరుపుకున్నారు. కేడి నియంతృత్వ పరిపాలనకు అంతం ఆరంభమైందని తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని తెలియజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రేస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిదులు మాజి ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు.

## జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గంను ఆదివారం పట్టణంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అధ్యక్షుడిగా ఊహారెడ్డి, ఉపాధ్యక్షుడిగా అంజయ్య, రామదాస్, రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏలేటి ముత్తయ్య, కోశాధికారిగా కొమురయ్య, జాయింట్ సెక్రటరిగా జ్యోతి, కార్యవర్గ సభ్యులుగా కార్తీక్, ప్రశాంత్, ఆశోక్‌లు ఎన్నికయ్యారు. అలాగే ఎన్నికాధికారులుగా కొమురయ్య, రవిలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మాతృమూర్తీ... నిను తలచి...

**- అమ్మను మించిన దైవం లేదు - అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్ది కవిత అనంత రాములు**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కళ్ళ లోయల్లోన దిగులున్న.. గుండె గోడల్లో కనిపించని వగుళ్లున్న... కను కొనుకుల్లో కన్నీటి నెగ ల్లున్న... నివురుగప్పి నక్షత్రగా త్రాన్నైన... నిప్పులు కక్కని నక్షత్రం అమ్మ. గెలు పోటములు ఎదురైన, ఒడి దొడుకులు ముందున్న... పిల్లల వెన్నంటే నిలిచేది అమ్మ. నవమాసాలు మోసి కని పెంచడంతోపాటు తన బాధ్యత తీరిపోలేదని వారు ఉన్నతంగా ఎదగాలని ప్రతి క్షణం తలుస్తుంది అమ్మ. రెక్కలు ముక్కలు చేసుకొనైనా వారిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు అహర్నిశలు పరితపిస్తుంది అమ్మ. దైవ సమా నురాలైన అమ్మను ప్రేమిద్దాం... గౌరవిద్దాం... ఆరోగ్యంగా ఉంచుదాం... అని అభయ చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ వెల్ది కవిత అనంత రాములు అన్నారు. మాతృ దినోత్సవం సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీలో అభయ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం పలువురు మాతృమూర్తులను శాలువాతో సన్మానించి, అమ్మ గొప్పతనంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అనాథ ఆశ్రమాలు లేనప్పుడే నిజనమైన మాతృ దినోత్సవం అని పేర్కొన్నారు. నవమాసాలు మోసి, కని, పెంచి పెద్ద చేసిన అమ్మలను నేటి పరిస్థితుల్లో చూసుకోవడం భారంగా భావించి కన్నకొడుకులే తీసుకెళ్లి అనాథ ఆశ్రమంలో చేర్పించడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. నవమాసాలు మోసి, తాను నవ్వుతూ నొప్పులు భరించి... నవ జాత శిశువుకు జన్మనిస్తుంది అమ్మ అని, అలాంటి అమ్మను అమ్మ అని పిలవగానే ఆనంద సాగరంలో మునిగి తేలుతుందని అన్నారు. గుండె నిండా ఆత్మవిశ్వాసం వంపుకొని... స్వేదం నమ్ముకొని రూపాయి రూపాయి కూడా పెట్టి కన్నబిడ్డల జీవన పయనానికి బంగారు బాటలు వేస్తుంది అమ్మ అని, అలాంటి అమ్మలను ఆఖరి మజిలీలో కష్టపెట్టకుండా మాతృమూర్తులు రుణం తీర్చుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కష్టాలను ఎదురించిన కొందరు మాతృమూర్తులను సన్మానించడంతోపాటు వారితో ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో రాష్ట్ర సభ్యులు కొసల్య, ధనలక్ష్మి, రమాదేవి, సుప్రియ, కావ్య, తిరుమల, లక్ష్మి, సుజల తదితరులున్నారు.

# లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరని గ్రామీణరోడ్డు



**దంతాలపల్లి, మే14, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల రోడ్లను అభివృద్ధి పరిచేందుకు లక్షలాదిరూపాయలు వెచ్చిస్తున్నప్పటికి శాశ్వత పనులు చేయకపోవడంతో దంతాలపల్లిమండల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నారు. నియోజకవర్గంలో మూడు జిల్లాలకు కూడలిగా ఉన్న దంతాలపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలకు గతంలో రోడ్ల సౌకర్యం కల్పించినప్పటకి నిర్మాణ పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ముఖ్యంగా దంతాలపల్లి నుండి కొమ్ములవంచ, తూర్పుతండా నుండి రామవరం, వేములపల్లి నుండి దానకొండ, రేపోని నుండి లక్ష్మీపురం తదితర గ్రామాలకు సరైన రోడ్డు లేకపోవడంతో గ్రామాలకు బస్సులు రావాలంటే ఆర్టీసి డ్రైవర్లు జంకుతున్నారు. గతంలో ఉల్లెపెల్లి, రామవరం, రేపోని, నిజానపురం, ఆగపేట గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. అయితే గత రెండుసంవత్సరాలుగా కురుస్తున్న వర్షాలతో రోడ్డు అస్తవ్యస్తంగా మారడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల చెట్లు పెరుగడంతో బస్సులు నామమాత్రంగానే నడుస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం సంబందిత సమస్యలను పరిష్కరించి సంబందిత గ్రామాలతో పాటు శివారు తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# వరికోత మిషన్‌ల కొరతతో రైతులు ఆందోళన

### రామప్ప ఆయకట్టులో వరికోతలు ప్రారంభం



**వెంకటాపూర్, మే 14, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో గత రెండు రోజులుగా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఆయకట్టు పరిధిలో వరికోత మిషన్‌ల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోనే మేజర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో ఒకటైన రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో ఈ సంవత్సరం అధికారికంగా 5,600 ఎకరాలు, అనధికారికంగా మరో 2500 ఎకరాల ఆయకట్టులో వరిసాగు చేశారు. రామప్ప ఆయకట్టు పరిధిలో పాలంపేట, లక్ష్మీదేవిపేట, నల్లగుంట, వెంకటాపూర్, ఎల్లారెడ్డిపల్లె, రామంజాపూర్, వెళ్తుర్లపల్లె, నారాయణగిరి పల్లె తదితర గ్రామాల రైతులు బిపిటి, జెజిఎల్, 1001, 1010 తదితర వరి వంగడాలను సాగుచేశారు. వరిపొలాలు కోతలకు వచ్చిన క్రమంలో అకాల వర్షాలు రావడంతో వరిగొలుసుల నుండి వడ్లు రాలిపోయి రైతులు నష్టపోయారు. ఈ క్రమంలో వరిపొలాలు బురదమయం కావడంతో పొలాలు ఎండిపోయే వరకు కనీసం పది రోజులు పట్టింది. వరిపొలాలు ఒకేసారి కోతలకు రావడంతో వరికోత మిషన్‌లు కొరత ఏర్పడి రైతులు ఆవేదన చెందుతున్నారు. మిగతా ప్రాంతాల్లో ఉన్న వరికోత మిషన్‌లు రామప్ప ఆయకట్టుకు రావాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణలోనూ కర్ణాటక తీర్పే వస్తుంది

### కర్ణాటకలో పార్టీవిజయంపై నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్

**మహబూబాబాద్, మే14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక తీర్పు వెలువడనుందని జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలోని ఎరుకు నియోజకవర్గంలో బిజెపి తరుపు నుండి మాజీ మంత్రి, అత్యంత సంపన్నుడైన బిపి పటేల్ నిలబడగా అతనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సామాన్య నాయకుడు పోటీచేసి ఘనవిజయం సాదించాడంటే అక్కడి ప్రజలు బిజెపిని ఎంతగా తిరస్కరిస్తున్నారో అర్థమవుతుందన్నారు. అంటే అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతటి అభిమానాన్ని చూపుతున్నారో దీనికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. తెలంగాణలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అధికార పార్టీ చేతులు తడుపాల్సిందే. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీలు ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. గతంలో సిఎం కేసీఆర్‌కు పాత కారు ఉండేదని దానిలో డిజిల్ పోయించడానికి కూడా డబ్బులు ఉండేవి కావని ఇప్పుడు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయో సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో 24లక్షల ఎకరాల భూమి ప్రజలకు ఇస్తే ఇప్పుడు రైతువేదిక, స్మశానవాటికల పేరుతో తిరిగి అట్టి భూములను బిఆర్ఎస్ లాక్కుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిజిటల్ సర్వే చేసి ప్రతిగ్రామంలో ఏ ఒక్క రైతుకు గజం తేడా లేకుండా సరిచేసి శాశ్వత పట్టాపాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో గత 16రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెచేస్తుంటే వారి సమస్యను పట్టించుకోకపోవడమే కాకుండా వారిని విధుల్లో చేరాలని లేని పక్షంలో ఉద్యోగం ఊడుతుందని అల్టిమేటం జారీచేయడం ఎంతని దుయ్యబట్టారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా పూర్తిచేయలేదని, దీంతో నిరుద్యోగులు మానసికంగా ఒత్తిళ్లకు లోనై గుండెపోటుతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాదించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో సిఎం కేసీఆర్‌కు మాత్రమే 1వ తారిఖున జీతం వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం 15వేది చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో గద్వేల్ నుండి సిఎం కేసీఆర్ పోటీచేయనని అంటున్నాడంటే అక్కడ ఓడిపోతాననే భయంతో పోటీచేయట్లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి పోటీచేసినా ఓడిపోవడం ఖాయం అని అభివర్ణించారు. కేసీఆర్ పాలనను అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని, బిఆర్ఎస్ పార్టీ సముద్రంలో మునిగిపోయే నావలాంటిదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 80సీట్లు రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, ఒబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, ఒబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, రవినాయక్, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, యుగేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మామిళ్ల రాజేందర్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జివోస్ నాయకులు



**వరంగల్ ప్రభాతవార్త మే 14:**

టిఎన్‌జివోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా టిఎన్‌జివోస్ నాయకుల ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని అతిథి అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ టిఎన్‌జివోస్ సంఘానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వారి హయాంలో ఉద్యోగుల సమస్యలు ఒక్కోటి పరిష్కారం అవుతున్నాయని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ రాష్ట్ర నాయకులు వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహ అధ్యక్షులు లావుడియా హేమానాయక్, సహాయ కార్యదర్శులు తోట చందర్ రావు, ధుర్గారావు, గంగాధర్, వెటర్నీ ఫోరం కార్యదర్శి సతీష్, మార్కెట్ ఫోరం నాయకులు శివ, యూనియన్ నాయకులు చిరంజీవి, శంకేసి రాజేశ్, గణేశ్, భరత్, ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణాలో భద్రత కరవైన ఉద్యోగులు



### ములుగు ఎమ్మెల్యే సీతక్క

**గూడూరు, మే 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు భద్రత కరవైందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బ్రతుకులు బాగుపడతాయని భావించిన ఉద్యోగులకు ప్రభుత్వ మొండి వైఖరి వల్ల నిరాశ నిస్పృహలే మిగిలిపోయయాని ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ సీతక్క అన్నారు. గూడూరులో ఐకెపి విఓఎలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న విఓఎలకు తన పూర్తి సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ ఉద్యోగాలకు భద్రత లభిస్తుందని, మెరుగైన జీవితాలు గడపవచ్చని భావించిన రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు ఆశ పడ్డారని, కాని ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్న ఉద్యోగుల గొంతులను బలవంతంగా నొక్కేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నిన్నటి వరకు తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలని సమ్మె బాట పట్టిన జూనియర్ పంచాయతి కార్యదర్శులను బెదిరించి, భయపెట్టి వారు విధుల్లో చేరే విధంగా వ్యవహరించారన్నారు. తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐకెపి విఓఎలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్స్ న్యాయమైనవేనన్నారు. 28 రోజులుగా విఓఎలు చేస్తున్న సమ్మెను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే విఓఎలను చర్చలకు పిలిచి విఓఎల డిమాండ్లను పరిష్కరించాలని సీతక్క డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా విఓఎలు సీతక్కకు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, పిఎసిఎస్ వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్‌గౌడ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్



**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:**

మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముల్కనూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శనిగరం సదానందం కుమార్తె వివాహానికి ముఖ్య అతిధిగా పాల్గొని వివాహం ఆద్యంతం వారి కుటుంబంతో ఆనందంగా గడిపాడు. ఈ వేడుకలకు జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి జక్కుల అనిత రమేశ్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారపాటి మహెందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుల కార్యదర్శులు, కార్యకర్తలు అతితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ అధికారులు ఉన్నట్టా... లేన్నట్టా...?

- సిండికేటు మద్యం వ్యాపారులపై చర్యలేవి...!
- బెల్టు షాపుల్లో మద్యం సిసాపై సిండికేట్ సంతకం
- ఫిర్యాదులు బుట్టదాఖలేనా .. - అధిక ధరలకు మద్యం అమ్మకాలు
- "మాములు"గా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు



**సైదాపూర్, ప్రభాతవార్త:** సైదాపూర్ మండలంలోని వైన్ షాపుల యాజమానులు సిండికేటుగా ఏర్పడి విచ్చలవిడిగా అధిక ధరలకు మద్యం విక్రయాలు చేస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడం అసలు ఎక్సైజ్ అధికారులు ఉన్నారా... లేదా అనుమానాలకు తావిస్తుంది. అధిక ధరలకు మద్యం విక్రయిస్తే అడ్డుకోవాల్సి అధికారులే యాజమానులకు అండగా ఉండడంతో వారు ఆడింది పాట పాడింది పాటగా మారింది. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి పట్టించుకోకపోవడంతో వారు ఇష్టానుసారంగా దందాను కొనసాగిస్తున్నారు. ఒక వైన్ షాపు బెల్టు షాపులకు మద్యం విక్రయించేందుకు, మరో రెండు షాపులు కలుపుకొని ఒక కౌంటర్‌పై విక్రయాలను కొనసాగిస్తున్నారు. సైదాపూర్ మండల కేంద్రంలోని అంబికా, నాగేంద్ర, శ్రీరామ వైన్స్‌ల యాజమానులు సిండికేటుగా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా యాజమానులు సిండికేటుగా మారి ఒక వైన్ షాపును బెల్టు షాపుల నిర్వాహకులకు మద్యం విక్రయించేందుకు ఒక షాపును కేటాయించి మరో వైన్ షాపులో మాత్రమే మద్యం విక్రయిస్తున్నప్పటికి ఎక్సైజ్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. సైదాపూర్ మండలంలో వైన్స్ షాపు నిర్వాహకులు సిండికేటుగా ఏర్పడి దందాను కొనసాగిస్తున్నారు... అధికారులు పట్టించుకోకపోవడంతో మండలంలోని వైన్ షాపు నిర్వాహకుల సిండికేటు దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది. శ్రీరామ వైన్స్ నిర్వాహకులు అధిక ధరలకు మద్యాన్ని మండలంలోని 26 గ్రామాల బెల్టు షాపులకు విక్రయిస్తున్నారు. దీంతో బెల్టు షాపుల నిర్వాహకులు మరో 30 నుండి 40 రూపాయల వరకు పెంచి అమ్ముతూ మద్యం ప్రియులను దోచుకుంటున్నారు. ఒక్కో క్వాటర్ మందుపై రూ. 30 నుండి 40 వరకు, బీరుపై రూ. 50 వరకు పెంచి అమ్ముతున్న బెల్టు షాపుల నిర్వాహకులను ఇదేంటని ప్రశ్నిస్తే మాకే వైన్స్ యాజమానులు రూ. 10 నుండి 20 వరకు పెంచి అమ్ముతున్నారని పేర్కొంటున్నారు. ఈ విషయంపై గతంలో ప్రజలు ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యారులు చేసిన పట్టించుకోకపోవడంతో వారు దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అడ్డుకునే అధికారులే అండగా ఉండడంతో సిండికేటు వ్యాపారుల దందాకు అడ్డు ఆదుపు లేకుండా పోయింది.

**మాములు"గా తీసుకుంటున్న ఎక్సైజ్ అధికారులు:** మండల కేంద్రంలోని వైన్ షాపుల యాజమానులు సిండికేటుగా మారి వ్యాపారం కొనసాగిస్తున్న అధికారులకు తెలిసినప్పటికి పట్టించుకోకుండా "మాములు"గా తీసుకుంటున్నారు. వైన్ షాపుల నిర్వాహకులు సిండికేటుగా మారి లక్షల్లో దోచుకుంటున్న అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ దందాను అడ్డుకోవాల్సిన అధికారులే వారికి అండగా ఉండడంతో ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కాని పరిస్థితి మద్యం ప్రియులది. అటూ అధికారులు, ఇటూ వైన్ షాపులు కలిసి దోచుకుంటున్నారని పలువురు మద్యం ప్రియులు ఆరోపిస్తున్నారు. మండలంలోని ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలో బెల్టు షాపులను నెలకొల్పి విక్రయాలు చేస్తున్నా అధికారులు మాత్రం ఆ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. వైన్ షాపుల నిర్వాహకులు ఒక్క షాపు



ద్వారానే బెల్టు షాపులకు మద్యం విక్రయించేందుకు ఒప్పందం చేసుకొని ఆ షాపులో మద్యం కొనుగోలు చేయకుండా వేరే వద్ద మద్యం కొనుగోలు చేసి విక్రయాలు చేపడితే వెంటనే అటూ అధికారులు, ఇటూ సిండికేటు వ్యాపారులపై వారిపై దాడులు చేసి ఫైన్లు వేస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. సిండికేట్ వ్యాపారులు మద్యం సీసాలపై తమ సంతకం ఉన్న మద్యాన్ని మాత్రమే బెల్టు షాపులు విక్రయాలు చేపట్టాలని హుకుం జారీ చేస్తున్నారంటే వారి దందా ఏ రేంజ్‌లో ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు.

### సిండికేటు వ్యాపారులపై చర్యలేవి...?

వైన్ షాపుల సిండికేటు దందా బహిరంగంగానే సాగుతున్న అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాపు నిర్వాహకుల వద్ద నుండి లక్షల్లో ముడుపులు ముట్టుడం వల్లనే వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. గతంలో సిండికేటు, బెల్టు షాపుల నిర్వాహకులపై ఫిర్యాదులు చేసినప్పటికి ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ముడుపులు ముట్టయనే అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని అధికారులే వారిని వంతపాడుతుండడంతో తప్పని పరిస్థితిలో మద్యం ప్రియులు అధిక ధరలకు మద్యాన్ని కొనుగోలు చేయక తప్పడం లేదు. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు మద్యం విక్రయించే వైన్ షాపు నిర్వాహకులు, సిండికేటు దందాపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

### ఫిర్యాదులు బుట్టదాఖలేనా..?

సైదాపూర్ మండల కేంద్రంలో వైన్ షాపుల నిర్వాహకులు సిండికేటుగా మారి వ్యాపారం చేస్తున్నారని అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదు. సిండికేటు వ్యాపారులపై తాము చేసిన ఫిర్యాదులన్ని బుట్టదాఖలేనా అని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు. గతంలో సిండికేటు వ్యాపారుల విషయంపై ఎక్సైజ్ సిఐని వివరణ కోరగా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పినప్పటికి ప్రస్తుతం ఆ దిశగా సిఐ పని చేయడం లేదు. అధికారులు అక్రమార్కులకు వంతపాడుతుండడంతో ఏమి చేయాలో తేల్చుకోలేని పరిస్థితి మద్యం ప్రియులు ఉన్నారు.

### ఎక్సైజ్ సిఐపై చర్యలు తీసుకోవాలి : కదిరె రమేష్



సిండికేటుగా మారి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్న వైన్ షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని గత రెండు నెలల క్రితం ఎక్సైజ్ సిఐకి ఫిర్యాదు చేసినప్పటికి నేటికి చర్యలు తీసుకోవడం లేదు. అధికారులకు, సిండికేట్ వ్యాపారులకు మధ్య ఒప్పందం జరిగిందనే అనుమానం కలుగుతుంది. మండలంలో మూడు వైన్ షాపులు ఉండగా ఒక్క వైన్ షాపులో బెల్టు షాపు నిర్వాహకుల కోసమే ఏర్పాటు చేసి ఎమ్మార్పి ధరల కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. మరో రెండు షాపులను ఒకటి చేసి విక్రయాలు జరుపుతున్నారు. మండలంలోని వైన్ షాపు నిర్వాహకుల సిండికేటు దందాపై ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన వారి పట్టించుకోవడం లేదు. ఉన్నతాధికారులు స్పంది హుజూరాబాద్ ఎక్సైజ్ సిఐ దుర్గాభవానిపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

# రిలే నిరాహార దీక్ష విజయవంతం చేయండి

- అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలి
- టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పోగుల విజయ్‌కుమార్, సుంక మహేష్

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర పిలుపు మేరకు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు లేక, ఇండ్ల స్థలాలు కేటాయించాలని సోమవారం పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద జరుగబోయే రిలే నిరాహార దీక్షకు జిల్లాలో ఉన్న జర్నలిస్టులందరూ హాజరై విజయవంతం చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు పోగుల విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి సుంక మహేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద చేపట్టే రిలే నిరాహార దీక్షను పెద్దపల్లి జిల్లాలోని జర్నలిస్టులు అందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి నిరాహార దీక్షను విజయవంతం చేయాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులందరికీ త్వరలోనే ఇళ్లు లేక ఇండ్ల స్థలాలు కేటాయించాలని, లేని పక్షంలో జిల్లాలో ఆందోళనలు చేపడుతామని అన్నారు. సొంత ఇళ్లు లేక కిరాయిలు కట్టలేక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, అర్హులైన జర్నలిస్టులు అందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.





# ఎమ్మెల్యే రసమయి తొలిపొద్దు విస్తృత పర్యటన



**మానకొండూర్, ప్రభాతవార్త :** మండలంలోని ఈదులగట్టెపల్లిలో, ఖాదర్‌గూడెం, చెంజర్ల, గట్టుదుద్దేనపల్లి, శంషాబాద్, వన్నారం గ్రామాలలో ఆదివారం తొలిపొద్దు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర సాంస్కృతిక సారథిచైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పల్లెల్లో విస్తృతంగా పర్యటిస్తూ లబ్ధిదారుల ఇళ్లకు స్వయంగా వెళ్లి కళ్యాణలక్ష్మీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా పల్లెల్లోకి విచ్చేసిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మహిళలు నుదుట తిలకం దిద్దుతూ, శాలువాలతో సత్కరిస్తూ తమ ఆప్యాయత చాటుకున్నారు. ఖాదర్‌గూడెం గ్రామంలో యదవసంఘం నిర్మాణానికి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శేఖర్‌గౌడ్, సర్పంచ్‌లు రాజుయాదవ్, కవిత, దేవ సతీష్‌రెడ్డి, రమేష్, ఆకుల నర్సింగరావు, ఆనవేని శ్రీనివాస్, కడారి ప్రభాకర్, శంకరయ్యగౌడ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేద అమ్మాయి వివాహానికి ఎమ్మెల్యే కొప్పుల చారిటబుల్ ట్రస్ట్

### చైర్‌పర్సన్ స్నేహలత చేయూత



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం లొత్తునూర్ గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన శాఖాపురం లచ్చయ్య-రమ ప్రథమ పుత్రిక గంగ వివాహం సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ సతీమణి,ఎల్ఎం కొప్పుల చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ కొప్పుల స్నేహలత వివాహానికి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి ఆర్థికసాయం అందించగా,ఆ కుటుంబ సభ్యులు స్నేహలతకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కటారి రామేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ గొల్లపల్లి మండలం అద్యక్షుడు బొల్లం రమేష్,ధర్మపురి నియోజకవర్గ యూత్ సీనియర్ నాయకులు రామ్‌చంద్రారెడ్డి,మండల యూత్ ఉపాధ్యాక్షుడు రాజేంధర్,లొత్తునూర్ గ్రామ ఎంపిటిసి కాళ్ల సంతోషిమారుతి,గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టపాక సత్యం,మండల యూత్ సంయుక్త కార్యదర్శి ఆకుల రాజు,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి ఆకుల రాజు,గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి లక్కం నరేంధర్,బోనాల కాంతం,రవి,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి ఆలయాల్లో జడ్పిటిసి ప్రత్యేక పూజలు

**గోదావరిఖని, ప్రభాతవార్త:** హనుమాన్ జయంతి సందర్భంగా రామగుండంలోని పలు ఆలయాల్లో పాలకుర్తి జడ్పిటిసి కందుల సంధ్యారాణి పోచం దంపతులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌతమీనగర్‌లోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆంజనేయ స్వామి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలపై ఉండాలని వేడుకున్నారు.



# భక్తిశ్రద్ధలతో.. గ్రామాగ్రామాన హనుమాన్ జయంతి వేడుకలు





## కొండగట్టుకు తరలివెళ్లిన 5వేల మంది హనుమాన్ దీక్ష స్వాములు

**జమ్మికుంట, ప్రభాతవార్త:** ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా బాసిల్లుతున్న హుజురాబాద్ నియోజకర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, వీణవంక, ఇల్లందకుంట, కమాలాపూర్ మండలాల పరిధిలో ఆదివారం గ్రామాగ్రామాన ఆంజనేయస్వామి ఆలయాలను సర్వంగా సుందరంగా అలంకరించారు. మండలకాలం పాటు దీక్షలు కొనసాగించిన హనుమాన్ స్వాములు పవిత్ర పుణ్యక్షేత్రమైన కొండగట్టుకు ఇరుముళ్లు ధరించి తరలివెళ్లారు. గ్రామాలలో, పట్టణాలలో ఆదివారం వైషక బహులశుద్ద దశమి ఆంజనేయ స్వామి జయంతి కావడంతో రుద్రాంశ సంబుధైన ఆంజనేయ స్వామి భక్తులు తెల్లవారుజామున నుండే ఆలయాల వద్ద బారులు తీరి కొబ్బరికాయులు కొట్టి మొకు ్కలు చెల్లించుకున్నారు. జమ్మికుంట పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలోనే 1200మంది హనుమాన్ దీక్షలు స్వీకరించారు. ఆలయ ప్రధాన అర్చకులు సుముద్రాల ప్రసాదాచార్యుల, సముద్రాల కిషోరాచార్యులు, హర్షవర్ధనాచార్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఆశేశంగా తరలివచ్చిన భక్తుల మధ్య జయంతి వేడుకలు నిర్వహించారు. చెల్పూర్ ఆభయాంజనేయ స్వామి ఆలయంలో అర్చకులు రమణాచార్యుల ఆధ్వర్యంలో హానుమాన్ జయంతి వేడుకలు ఉదయం 4గంటల నుండి సాయంత్రం వరకు కొనసాగాయి. చెల్పూర్ ఆంజనేయ స్వామి ఆలయానికి హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. హుజురాబాద్ ఆంజనేయ స్వామి ఆలయలో కన్నుల పండువగా హానుమాన్ జయంతి వేడుకలను అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆపరభద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీసీతారామ చం ద్రస్వామి ఆలయంలో ఆలయ క్షేత్ర పాలకుడైన భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ ప్రధాన పూజరులు శేషం రామాచార్యులు, శేషం వంశీధరచార్యులు ఆధ్వర్యంలో భకిశ్రద్దలతో జయంతి వేడుకలు నిర్వహించారు. కమాలాపూర్ మండల కేంద్రంలోని సీతారామాచంద్రస్వామి ఆలయంలో హానుమాన్ జయంతి వేడుకలను విశేషంగా నిర్వహించారు. వీణవంక, చల్లూర్, రెడ్డిపల్లి గ్రామాలలో హానుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హుజురాబాద్ ప్రాంతం నుండి 5వేల పై చిలుకు స్వాములు వాహానాలపై కొండగట్టు, భద్రాచలం, విజయవాడ ప్రాంతాలకు తరలివెళ్లారు. ఎక్కడ చూసిన ప్రజలు హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

# మానవత్వం మంట కలిసింది

- మాతృ దినోత్సవం రోజున అవమానీయమైన ఘటన
- వృద్దులను చూడకుండా గెంటివేసిన పెద్దకొడుకు - లింగంపేటలో దారుణం





**చందుర్తి, ప్రభాతవార్త :** నవ మాసాలు కనిపెంచిన తల్లిదండ్రులను వృద్దాప్య సమయంలో సాధే కొడుకే కాదు పొమ్మని ఇంట్లో నుండి బయటకు గెంటేసిన అవమానీయమైన ఘటన చందుర్తి మండలం లింగంపేట గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన తర్రే లచ్చయ్య-గంగవ్వ వృద్ద దంపతులను కన్న కొడుకు గంగరాజం ఇంటి నుంచి నెట్టివేశాడు. లచ్చయ్యకు ఇద్దరు కుమారులు పెద్ద కొడుకు గంగరాజం, చిన్న కొడుకు శ్రీనివాస్ ఉన్నారు. ఇంటి పంపకంలో భాగంగా గంగరాజం ఇంటిని ధర చొప్పున కైవసం చేసుకున్నాడు. దీంతో ఇల్లు పెద్ద కొడుకు గంగరాజంకు రాగా ఇంట్లో తల్లిదండ్రులను బయటకు పంపారు. దీంతో వృద్ద దంపతులు పక్కనే రేకుల షెడ్డులో ఉంటున్నారు. అక్కడ కూడా ఉండవద్దని కొడుకు గంగరాజు ప్రతిరోజు మానసికంగా వేధిస్తున్నాడని పక్కనే ఉన్న రేకుల షెడ్డుకు విద్యుత్ సరఫరా నిలిపివేసి, నీటి సరఫరా కూడా నిలిపివేశారని వృద్దులు తెలిపారు. తమపై దరచూ దాడికి వస్తున్నాడని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక అంబేద్కర్ సంఘం నాయకులు ఆదివారం సమావేశమై కొడుకు గంగరాజంను పిలిచి మాట్లాడదామంటే రావడం లేదని కుల సంఘం నాయకులు తర్రె ఆనందం, శంకర్, నరేష్, గుడిసె నర్సయ్య తెలిపారు. వృద్ద దంపతులకు న్యాయం చేస్తామని చార్వాక వృద్ద ఫౌండేషన్ వ్యవస్థాపకులు దప్పుల అశోక్, ఇందూరి రాములు తెలిపారు. మాతృ దినోత్సవం రోజున వృద్దులను బయటకు గెంటేసిన ఘటన లింగంపేటలో చోటుచేసుకోవడం పలువురిని కలిచివేసింది.

# ఆర్ఎఫ్సిఎల్‌లో మోసానికి గురైన వారికి చట్టబద్ధమైన హక్కుల కోసం పోరాడుదాం

- ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ పిలుపు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ (ఆర్ఎఫ్సిఎల్)లో మోసానికి గురైన కార్మికులకు న్యాయం చేసేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఐఎఫ్టియు పిలుపునిచ్చింది. ఆర్ఎఫ్సిఎల్ కర్మాగారంలో కొందరు దళారులు నిరుద్యోగ యువకులను మోసం చేసి వారి నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి కోట్లాది రూపాయల సొమ్ము చేసుకొని కార్మికులను మోసం చేశారని ఐఎఫ్టఇయు తీవ్రంగా ఆక్షేపించింది గోదావరిఖని గాంధీనగర్‌లోని ఐఎఫ్టియు కార్యాలయంలో జనరల్ బాడీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టఇయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ.క్రిష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ కరీంనగర్ ఉమ్మడి కార్యదర్శి కె.రాజన్న మాట్లాడుతూ ఎరువుల కర్మాగారం ఆర్ఎఫ్సిఎల్ పేరుతో ప్రైవేట్ భాగస్వామ్యులతో ప్రారంభమైందని, ఈ ప్రాంత నిరుద్యోగుల నుంచి పర్మినెంట్ ఉద్యోగాలని నమ్మబలికి ఇతర చట్టబద్ధ సౌకర్యాలు, సంక్షేమం, పని భద్రత ఉంటుందని అనేక రకాలుగా ప్రలోభాలతో కార్మికులను నమ్మించి లక్షల రూపాయల నుంచి కోట్ల రూపాయల వరకు దళారులు, కాంట్రాక్టర్లు దండుకున్నారని ఆరోపించారు. బాధితులంతా జరిగిన మోసాన్ని గ్రహించి ఉద్యమించారని, ఇలాంటి పరిస్థితుల్లో ఆర్ఎఫ్సిఎల్ పరిశ్రమలో కాంట్రాక్టు కార్మికులంతా ఐఎఫ్టియు అనుబంధ సంస్థ అయిన పెద్దపల్లి జిల్లా కాంట్రాక్టు కార్మికుల సంఘం (పిసికెఎస్) నిర్మాణం జరిగి కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ నోటీసు ఇచ్చిన తరువాత యాజమాన్యం గత 12న జరిగిన చర్చల్లో సానుకూలంగా స్పందించిందని అన్నారు. ఉద్యోగం కోసం డబ్బులు పెట్టి మోసపోయిన బాధితులు నిరాశకు గురి కాకుండా ధైర్యంగా పోరాడి సాధించకోవాలని, అందుకు ఐఎఫ్టియు బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు. కార్మికులను గతంలో ఏ పని చేశారో తిరిగి అదే పనిలో తీసుకొని మినిమం వెజేస్ చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఐఎఫ్టియు డిమాండ్ చేస్తుందని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం ఐఎఫ్టియు అండగా ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంకు ఆర్ఎఫ్సిఎల్ బ్రాంచి ఉపాధ్యక్షులు ఐద శ్రావణ్ అధ్యక్షత వహించగా, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్, ఐఎఫ్టియు ఆర్ఎఫ్సిఎల్ బ్రాంచి నాయకులు తిప్పని రాంకీ, అనంతుల రవీందర్, మానుక మధూకర్, పడాల పూర్ణ చందర్, నక్క మల్లేష్, పల్లెర్ల హరీష్, అరుకుటి కుమార్, కుమార్, పయ్యావుల శ్రీకాంత్, ఫయాజ్, దాగేటి సతీష్, మాదరవేని శ్రీధర్, బిక్షపతి, రావుల సురేష్, జక్కల సురేష్, సిరిశెట్టి రమేష్ తదితరులున్నారు.

# ఆంజనేయ స్వామి ప్రజలందరినీ చల్లంగా చూడాలి

- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం నియోజక వర్గ ప్రజలను ఆంజనేయ స్వామి చల్లంగా చూడాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా గోదావరిఖని మార్కండేయకాలనీ, జీఎం కాలనీ, కోదండ రామాలయం, 5వ ఇంక్లయిన్ హనుమాన్ దేవాలయాల్లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్థిల్లేలా స్వామివారి ఆశీర్వాదం ఇవ్వాలని వేడుకున్నారు. ఎమ్మెల్యే వెంట డిప్యూటీ మేయర్, నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్ రాకం లత దామోదర్, నాయకులు బొడ్డు రవీందర్, నారాయణ దాసు మారుతి, అచ్చ వేణు, నూతి తిరుపతి, బండ రాము తదితరులున్నారు.

# వికసించిన మే పుష్పం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** యైటింక్లయిన్‌కాలనీలోని డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్ నివసిస్తున్న క్వార్టర్ నెంబర్ బి 27లో మే పుష్పం వికసించింది. వారు ఏర్పాటు చేసుకున్న తోటకే ఈ పుష్పం అందాన్ని తీసుకు వచ్చింది. తమ పుట్టిన రోజు సందర్భంగా ఈ మే పుష్పం తోటలో పూయడం తమకు ఎంతగానో సంతోషంగా ఉందని సుజాత రాజేంద్ర ప్రసాద్ సంతోషించారు.

# వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు

- భక్తులతో నిండిన దేవాలయం



**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ధర్మపురి శ్రీలక్ష్మి నరసింహాస్వామి దేవస్థానం ఆవరణలో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో అర్చకులు, వేద పండితులు ఉదయం వేళలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక హనుమాన్ భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి క్షేత్రానికి చేరుకున్న భక్తులు ఉదయం వేళలో గోదావరి స్నానాలు ఆచరించారు. అనంతరం క్యూలైన్ల ద్వారా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంతో పాటు లక్ష్మినరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో రావడంతో దేవాలయ ప్రాంగణమంతా హనుమాన్ భక్తులతో నిండిపోయింది. ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారికి రుద్రాభిషేకం, మన్య సూక్తం, సుందరకాండ పారాయణం, తదితర పూజ నిర్వహించారు. హనుమాన్ భక్తులు దీక్ష విరమణ చేశారు. దేవస్థానం అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, డైరెక్టర్లు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**అధికారులు ప్రతిరోజు తనిఖీలు చేయాలి**

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.జగిత్యాల రూరల్ మండలం చర్లపల్లి గ్రామంలో రూ.60 లక్షలతో చర్లపల్లి నుండి కండ్లపల్లి,పోరండ్ల వరకు బిటిరోడ్డు మరమత్తు పనులకు,ఎఫ్‌డిఆర్ నిధులు రూ.57 లక్షలతో చర్లపల్లి నుండి కండ్లపల్లి వరకు రహదారి మరమ్మత్తులు,కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం పల్లె ప్రకృతి వనం,వైకుంఠదామం,కంపోస్టు షెడ్డులను ప్రారంభించి,అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.చర్లపల్లి గ్రామంలో రైతుబంధు ద్వారా రూ.80 లక్షలు నిధులు కేటాయింపు,గ్రామంలో ఇద్దరు రైతులు మరణిస్తే ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున భీమా రూ.10 లక్షలు వారి ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు.రైతు బాంధవుడు కెసిఆర్ అని,రాష్ట్ర ఏర్పాటు తర్వాత గ్రామంలో 2 ట్రాన్స్‌ఫార్మర్‌లు 48 కరెంటు పోల్స్ వేయడం జరిగిందని అన్నారు.గతంలో నెలకు రూ.13 వేలు పెన్షన్‌లు ఉంటే 65 మంది రూ.1.20 లక్షల పెన్షన్‌లు గ్రామానికి వస్తున్నాయని అన్నారు.చిన్నచిన్న గ్రామాల తేడా లేకుండా మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం,ఎచ్‌సిఎ జిల్లా మెంబర్ దావా సురేష్,రైతు బంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,సర్పంచ్ దూమాల తిరుపతి,ఎంపిటిసి సౌజన్య తిరుపతి, సర్పంచుల ఫోరం చెరుకు జాన్, గంగాధర్, ఎంపిడివో రాజేశ్వరి,ఎఈ రాజమల్లయ్య, వార్డు సభ్యులు లలిత మహిపాల్, మురళి, లక్ష్మినర్సయ్య, చిర్ర లక్ష్మి రాములు, రాజిరెడ్డి,సాయిరెడ్డి,విజయ్,గ్రామ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*

జగిత్యాల బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు ఇతెమ్మద్ ఉల్‌హక్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు దాసు రవీంధర్,సతీష్,ఫరూక్,తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపిన

**వంజర సంఘం నాయకులు**

*జగిత్యాల,ప్రభాతవార్త :*



ఎంపి దామోదర్‌రావు నిధులు నుండి జగిత్యాల పట్టణానికి చెందిన వంజరి సంఘం (గంజ్) భవనానికి అదనపు పనుల నిమిత్తం రూ.5 లక్షల నిధులు మంజూరు చేసినందుకు జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన వంజరి సంఘం సభ్యులు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జీ చైర్మన్ గోలి శ్రీనివాస్,సంఘం అధ్యక్షులు నవోతు ఆంజనేయులు,రాము,నరేంధర్,రాజు,సతీష్‌దాసు,మాజీ కౌన్సిలర్ నవోత్ రవీంధర్,నాయకులు ఫారూఖ్,సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐసిఎస్ఈ పదవ తరగతి పరీక్షల్లో పారమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ప్రదర్శన

*కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:*





ఆదివారం విడుదలైన ఐసిఎస్ఈ పదవ తరగతి పరీక్ష ఫలితాలలో పారమిత ఐరిస్ వరల్డ్ స్కూల్ విద్యార్థులు అద్భుతంగా రాణించి అత్యుత్తమ ఫలితాలను స్వంతం చేసుకున్నారు. ఐరిస్ వరల్డ్ స్కూల్ విద్యార్థిని నిత్యా నావెల్ 94.4% శాతం మార్కులు, అనికేత్ జైస్వాల్ 90.4% మార్కులు సాధించారు. 42.30% మంది విద్యార్థులు 80% ఆపైన మార్కులు సాధించి అత్యుత్తమ ప్రదర్శనతో భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారు. ఈ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 2,37,631 మంది విద్యార్థులు హాజరు కాగా 98.94% విద్యార్థులు ఉత్తీర్ణతను సాధించారు. అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పారమిత, ఐరిస్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు అభినందించారు. డైరెక్టర్లు ప్రసూన, అనుకర్‌రావు, రాకేష్, రష్మిత ప్రసాద్, వినోద్‌రావు, వి.యు.ఎం ప్రసాదు, హన్మంతరావు, ప్రిన్సిపాల్ సంజయ్ భట్టా చార్య, కోఆర్డినేటర్ నవిత అభినందనలు తెలుపుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసని ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. పారమిత, ఐరిస్ వరల్డ్ స్కూల్స్ అధినేత డాక్టర్ ఈ.ప్రసాదరావు, విశేష సహకారాన్నందించిన విద్యార్థుల తల్లిదండ్రులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామగిరి మండలం లో ఘనంగా నిర్వహించిన హనుమాన్ జయంతి వేడుకలు

*రామగిరి-ప్రభాతవార్తా*



హనుమాన్ జయంతి సందర్భంగా మండలం లోని నాగేపల్లి, బేగంపేట, పన్నూరు, కల్వచర్ల సెంటినరి కాలని ఆలయాల్లో భక్తులు భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బేగంపేట గ్రామంలో వీరాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహించారు.హనుమాన్ జయంతి వేడుకల కోసం ఆలయాన్ని చుట్టూ రంగులతో,లైటింగ్,సౌండ్స్,డెకరేషన్స్ తో ముస్తాబు చేశారు. తెల్లవారు జామునుండి భక్తులు దర్శనం కోసం భారులు తీరారు.అర్చకులు నరహరి చారి స్వామివారికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు రావడంతో ఆలయం కిక్కిరిసి పోయింది.అనంతరం మద్యాహ్నం ఆలయ ఆవరణలో అన్నధాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం వైభవంగా రతోత్సవం నిర్వహించారు.స్వామివారి రతోత్సవంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## అబ్బాపూర్‌లో వరికోత మిషన్‌లో పడి యువకుడు మృతి

*గొల్లపల్లి,ప్రభాతవార్త :*



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన చెవుల ప్రభాకర్ కుమారుడు చెవుల రంజిత్ ప్రమాద వశాత్తు వరికోత మిషన్‌లో పడి ఆదివారం రోజున మరణించగా జగిత్యాల డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ రంజిత్ పార్థీవ దేహానికి నివాళులర్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రంజిత్ అంతిమయాత్ర దహన సంస్కర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్‌రెడ్డి,సర్పంచ్ రేవెళ్ల సత్యనారాయణగౌడ్,సర్పంచ్ పురంశెట్టి వెంకటేషం,పద్మ,ఉప సర్పంచ్ హరి కిరణ్,నేరేళ్ల మహేష్ తదితరులు ఉన్నారు.

# సిఎం కెసిఆర్ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



గ్రామాల అభివృద్ధికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట్ గ్రామంలో ఆదివారం మీరు నేను కార్యక్రమంలో భాగంగా ఉదయం గ్రామంలో పర్యటిస్తూ,అధికారులతో సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం మాట్లాడుతూ గ్రామాలు అనేక రంగాలలో అభివృద్ధి చెందాయని రోడ్లు డ్రైనేజిలు మంచినీరు విద్యుత్ దీపాలతో పాటు వైకుంఠదామాలు పల్లె ప్రకృతి వనాలు రైతు వేదికలు ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉన్నాయన్నారు.ప్రతి గ్రామంలో అర్హులైన వృద్దులకు వికలాంగులకు అనేకమందికి ఫింఛన్లు ఇవ్వడం జరుగుతుందన్నారు.షాదిముబారక్ కళ్యాణలక్ష్మి సిఎం రిలీఫ్‌ఫండ్ అవసరం ఉన్నవారికి అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం గ్రామానికి చెందిన ఇత్నేని లింగన్న అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించటమే ప్రభుత్వ లక్ష్యం

## తెలంగాణ మంత్రి సత్యవతి రాథోడ్

భూపాలపల్లి, మే14, ప్రభాతవార్త

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించటమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. భూపాలపల్లి మండలం కమలాపూర్ గ్రామంలో సీఎస్ ఆర్ ప్రాజెక్టు కింద హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారి సహకారంతో కోటితో అభివృద్ధి పనులు చేపట్టగా మరో ఏడు కోట్లతో పనులను, పట్టణంలో 66 లక్షలతో నిర్మించిన సఖి వన్ స్టాప్ సెంటర్‌ను, 25 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అంబులెన్స్‌ను మంత్రి, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీం కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని, రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు జోడెద్ల లాగా పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంకు తోడుగా స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావటంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అభిప్రాయపడ్డారు. గతంలో 200 పెన్షన్ కోసం 65 ఏళ్ల నిండాలనే నిభందన ఉండేదని, తెలంగాణ రాష్ట్రంలో నేడు 2 వేల పెన్షన్ అందించటం జరుగుతుందన్నారు. మహిళలు బిందెలు పట్టుకొని నీళ్ల కోసం వెళ్లే వారని నేడు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వన్ స్టాప్ సెంటర్ ఇప్పటికే 33 కేంద్రాలు సేవలను అందిస్తున్నాయని, హింసకు గురైన మహిళలు, బాలికలకు, సఖీ పథకం ద్వారా న్యాయ, వైద్య సహాయం అందించటం జరుగుతుందని వెల్లడించారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వారు గతంలో కోటి రూపాయల వ్యయంతో పాఠశాలల్లో డిజిటల్ క్లాసు రూంలను ఏర్పాటు చేయగా, ప్రస్తుత సంవత్సరం మరో ఏడు కోట్లతో సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకం కింద 19 గ్రామాల్లో అభివృద్ధి చేస్తున్నారని, సిఎస్ఆర్ కింద భూపాలపల్లి జిల్లాలో పలు కార్యక్రమాలు చేపడుతున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో ఇకపై పిల్లలకు, మహిళలకు, బాలింతలకు సన్న బియ్యం సరఫరా చేయటం జరుగుతుందని, ఆరోగ్య లక్ష్మి పథకం కింద కేసిఆర్ న్యూట్రిషన్ పథకంను అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఇంటర్, పదవ తరగతి ఫలితాల్లో ప్రవేట్ సంస్థలకు దీటుగా ప్రవేట్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయని, జిల్లాలో 49 ఉన్నత ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 5వ స్థానంలో నిలిచిందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సర్కార్ బడులలో పిల్లలకు అల్పాహారం అందించటం జరుగుతుందని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రతిపక్షాలపైకి దర్యాప్తు సంస్థలను ఉసిగోల్పి, మతోన్మాదంను రెచ్చగొట్టుతున్నాయని, ఇట్టి దుర్మార్గపు పనులకు కర్ణాటక రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు నిదర్శనమని అన్నారు. బీజేపీ, కాంగ్రేస్ పాలిత రాష్ట్రాల్లో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నారా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్‌మిశ్రా, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి, వైస్ చైర్మ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, అదనపు కలెక్టర్ టిఎస్ దివాకర, భూపాలపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవితకు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :



కేయూ సోషియాలజీ విభాగ పరిశోధకురాలు మునిగడప కవితకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కవిత ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్స్ ఆఫ్ ది తెలంగాణ గవర్నమెంట్ ఫర్ ది షెడ్యూల్డ్ ట్రైబ్స్-ఎ స్టడీ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు, వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ పర్యవేక్షణలో పూర్తిచేశారు. ఎల్కతుర్తి గ్రామం, హన్మకొండ జిల్లాకు చెందిన డాక్టర్ మునిగడప కవితను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు గందెక్రాంతికుమార్‌కు డాక్టరేట్

ఎడ్యుకేషన్ కేయూ, మే14 ప్రభాతవార్త :



కేయూ మైక్రో బయాలజీ విభాగ పరిశోధకుడు గందెక్రాంతికుమార్‌కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ గందె క్రాంతికుమార్ జెనెటిక్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఆఫ్ బ్రింజాల్ విత్ బిజె ఎన్‌పిఆర్ 1 జెని ఫర్ ఫంగల్ రెసిస్టెన్స్ అనే అంశంపై విభాగ సహ ఆచార్యులు డాక్టర్ పెద్దబోయిన వెంకటయ్య పర్యవేక్షణలో పూర్తిచేశారు. వెంకటపూర్ గ్రామం ములుగు జిల్లాకు చెందిన డాక్టర్ గందె క్రాంతికుమార్‌ను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

# భూగర్భ జలాల పెరుగుదలకు అధికారులు కృషిచేయాలి

## పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

భూగర్భ జలాల పెంపుకు సంబంధిత అధికారులు కృషిచేయాలని, అలాగే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష నిర్వహణకోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ క్యాంపు కార్యాలయంలో కేంద్ర జలశక్తి అభియాన్ సభ్యుల పర్యటన, పాలిటెక్నిక్ పరీక్షల నిర్వహణలపై సంబంధిత అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెలలో కేంద్ర జలశక్తి మిషన్ సభ్యులు పర్యటిస్తున్నందున జిల్లాలో భూగర్భ జలాల పెంపుపై చేపట్టిన చర్యల గురించి వారికి వివరించాలని తెలిపారు. వాటర్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా నిర్వహించే కార్యక్రమాలు, చెక్‌డ్యాంలు, కుంటలు, చెరువు పనుల మరమ్మతుల వివరాలు వ్యవసాయ శాఖ అటవీశాఖ, హార్టికల్చర్, ఇరిగేషన్, భూగర్భ జలశాఖ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా జలవనరుల సంరక్షణ భూగర్భ జలాల పెంపు ఆవశ్యకతపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు ఎలా అమలు, అందుతున్న సౌకర్యాలపై వారికి తెలియచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

### పాలిటెక్నిక్ ప్రవేశపరీక్ష నిర్వహణకోసం పకడ్బందీ ఏర్పాట్లు..:

ఈనెల 17వ తేదీ (బుధవారం) ఉదయం 11గంటల నుంచి ఒకటిన్నర గంటల వరకు నిర్వహించే పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షల నిర్వహణకోసం జిల్లాలో నాలుగు సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ శివలింగయ్య తెలిపారు. ప్రతీ సెంటర్‌కు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నామని, జిల్లా వ్యాప్తంగా 1698మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు ప్రభుత్వ సూచనల మేరకు అన్నిచర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సమీక్ష సమావేశంలో డీఆర్‌డీఓ పీడీ జి.రాంరెడ్డి, ఆర్డీవో మన్సూరి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, పాలిసెట్ కోఆర్డినేటర్ నర్సయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి రాము, ఉద్యాన వన శాఖ అధికారిణి కెఆర్.లత, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# కోరమీసాల స్వామిని దర్శించుకున్న జిల్లా జడ్జి



భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన శ్రీ వీరభద్ర కోర మీసాల స్వామిని హన్మకొండ జిల్లా సివిల్ సిటిజన్ జడ్జి శాంతి ఆదివారం సకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో కిషన్ రావు, ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి దేవస్థానం తరుపున శేష వస్త్రాలతో జడ్జికుటుంబ సభ్యులకు అర్చకులు సన్మానించి వేద మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాంబాబు, రమేష్, వీరభద్రయ్య, శ్రీకాంత్, శరత్, సందీప్, శివకుమార్, శ్రావణ్ ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్యాన్స్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

ఉమ్మడి జిల్లాలో ఎంతో మందికి నృత్య కళాకారులుగా తయారు చేసి సేవలందించిన ఆనంద్‌రాజ్ మాస్టర్ స్మారకార్థం పురస్కరించుకొని నృత్య విద్యార్థులు కళాకారుల నేతృత్వంలో జూన్ 4వ తేదిన జరుగనున్న హన్మకొండ అంబేద్కర్ భవన్‌లో స్టేట్ లెవల్ డ్యాన్స్ పోటీలను నిర్వహించబోతున్నారు. ఇందులో భాగంగా ఆదివారం కాంపిటేషన్‌కి సంబంధించిన పోస్టర్‌ని తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గుడిమళ్ల అనీల్‌కుమార్, డిఎస్ టెంపుల్ చైర్మన్ ఎలంటి సతీష్, జితేందర్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి ప్రజావాణి రద్దు అదనపు కమీషనర్ ఇంచార్జి అనిస్‌ఉర్‌రసీద్

ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:

గ్రేటర్ వరంగల్ బల్దియాలో 15వ తేది సోమవారం జీడబ్ల్యు ఎంసీలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జీడబ్ల్యు ఎంసి ఇంచార్జి అదనపు కమీషనర్ అనిస్ ఉర్ రసీద్ ఆదివారం ఒ ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు జీడబ్ల్యు ఎంసీ కార్యాలయానికి రాకూడదని కోరారు.

## లక్షలు వెచ్చించినా లక్ష్యం నెరవేరని గ్రామీణరోడ్డు



**దంతాలపల్లి, మే14, ప్రభాతవార్త**

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల రోడ్లను అభివృద్ధి పరిచేందుకు లక్షలాదిరూపాయలు వెచ్చిస్తున్నప్పటికి శాశ్వత పనులు చేయకపోవడంతో దంతాలపల్లిమండల గ్రామీణ ప్రాంత ప్రజలు ఆందోళన చేస్తున్నారు. నియోజకవర్గంలో మూడు జిల్లాలకు కూడలిగా ఉన్న దంతాలపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలకు గతంలో రోడ్ల సౌకర్యం కల్పించినప్పటకి నిర్మాణ పనులు ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. ముఖ్యంగా దంతాలపల్లి నుండి కొమ్ములవంచ, తూర్పుతండా నుండి రామవరం, వేములపల్లి నుండి దొనకొండ, రేపోని నుండి లక్ష్మీపురం తదితర గ్రామాలకు సరైన రోడ్లు లేకపోవడంతో గ్రామాలకు బస్సులు రావాలంటే ఆర్టీసి డ్రైవర్లు జంకుతున్నారు. గతంలో ఉల్లెపెల్లి, రామవరం, రేపోని, నిజానపురం, ఆగపేట గ్రామాలకు బస్సు సౌకర్యం ఉండేది. అయితే గత రెండుసంవత్సరాలుగా కురుస్తున్న వర్షాలతో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతోపాటు రోడ్డుకు ఇరువైపుల చెట్లు పెరుగడంతో బస్సులు నామమాత్రంగానే నడుస్తున్నాయి. రాష్ట్రప్రభుత్వం సంబందిత సమస్యలను పరిష్కరించి సంబందిత గ్రామాలతో పాటు శివారు తండాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## వరికోత మిషన్‌ల కొరతతో రైతులు ఆందోళన

### రామప్ప ఆయకట్టులో వరికోతలు ప్రారంభం



**వెంకటాపూర్, మే 14, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో గత రెండు రోజులుగా వరికోతలు ప్రారంభమయ్యాయి. ఆయకట్టు పరిధిలో వరికోత మిషన్‌ల కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలోనే మేజర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో ఒకటైన రామప్ప సరస్సు ఆయకట్టు పరిధిలో ఈ సంవత్సరం అధికారికంగా 5,600 ఎకరాలు, అనధికారికంగా మరో 2500 ఎకరాల ఆయకట్టులో వరిసాగు చేశారు. రామప్ప ఆయకట్టు పరిధిలో పాలంపేట, లక్ష్మీదేవిపేట, నల్లగుంట, వెంకటాపూర్, ఎల్లారెడ్డిపల్లె, రామంజాపూర్, వెల్తుర్లపల్లె, నారాయణగిరి పల్లె తదితర గ్రామాల రైతులు బిపిటి, జెజిఎల్, 1001, 1010 తదితర వరి వంగడాలను సాగుచేశారు. వరిపొలాలు కోతలకు వచ్చిన క్రమంలో అకాల వర్షాలు రావడంతో వరిగొలుసుల నుండి వడ్లు రాలిపోయి రైతులు నష్టపోయారు. ఈ క్రమంలో వరిపొలాలు బురదమయం కావడంతో పొలాలు ఎండిపోయే వరకు కనీసం పది రోజులు పట్టింది. వరిపొలాలు ఒకేసారి కోతలకు రావడంతో వరికోత మిషన్‌లు కొరత ఏర్పడి రైతులు ఆవేదన చెందుతున్నారు. మిగతా ప్రాంతాల్లో ఉన్న వరికోత మిషన్‌లు రామప్ప ఆయకట్టుకు రావాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## తెలంగాణలోనూ కర్ణాటక తీర్పే వస్తుంది

### కర్ణాటకలో పార్టీవిజయంపై నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ బెల్లయ్యనాయక్

**మహబూబాబాద్, మే14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కర్ణాటక తీర్పు వెలువడనుందని జాతీయ కాంగ్రెస్‌పార్టీ ఆదివాసి వైస్‌చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కర్ణాటక రాష్ట్రంలోని ఎరుకు నియోజకవర్గంలో బిజెపి తరుపు నుండి మాజీ మంత్రి, అత్యంత సంపన్నుడైన బిపి పటేల్ నిలబడగా అతనిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన సామాన్య నాయకుడు పోటీచేసి ఘనవిజయం సాదించాడంటే అక్కడి ప్రజలు బిజెపిని ఎంతగా తిరస్కరిస్తున్నారో అర్ధమవుతుందన్నారు. అంటే అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతటి అభిమానాన్ని చూపుతున్నారో దీనికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. తెలంగాణలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే అధికార పార్టీ చేతులు తడుపాల్సిందే. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీలు ప్రజా ధనాన్ని వృధా చేస్తున్నారని మండిపడ్డారు. సిఎం కేసీఆర్ రాష్ట్రంలో నియంత పాలన కొనసాగిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. గతంలో సిఎం కేసీఆర్‌కు పాత కారు ఉండేదని దానిలో డిజిల్ పోయించడానికి కూడా డబ్బులు ఉండేవి కావని ఇప్పుడు ఇన్ని వేల కోట్లు ఎలా వచ్చాయె సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో 24లక్షల ఎకరాల భూమి ప్రజలకు ఇస్తే ఇప్పుడు రైతువేధిక, స్మశానవాటికల పేరుతో తిరిగి అట్టి భూములను బిఆర్ఎస్ లాక్కుంటుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిజిటల్ సర్వే చేసి ప్రతిగ్రామంలో ఏ ఒక్క రైతుకు గజం తేడా లేకుండా సరిచేసి శాశ్వత పట్టాపాసుపుస్తకాలు అందజేస్తామన్నారు. రాష్ట్రంలో గత 16రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెచేస్తుంటే వారి సమస్యను పట్టించుకోకపోవడమే కాకుండా వారిని విదుల్లో చేరాలని లేని పక్షంలో ఉద్యోగం ఊడుతుందని అల్టిమేటం జారీచేయడం ఎంటని దుయ్యబట్టారు. ఈ తొమ్మిదేళ్ల పాలనలో ఏ ఒక్క నోటిఫికేషన్ కూడా పూర్తిచేయలేదని, దీంతో నిరుద్యోగులు మానసికంగా ఒత్తిళ్లకు లోనై గుండెపోటుతో మరణిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడి సాదించుకున్న తెలంగాణ ప్రభుత్వంలో సిఎం కేసీఆర్‌కు మాత్రమే 1వ తారిఖున జీతం వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం 15వేచి చూడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రాబోయే ఎన్నికల్లో గద్వేల్ నుండి సిఎం కేసీఆర్ పోటిచేయనని అంటున్నాడంటే అక్కడ ఓడిపోతాననే భయంతో పోటీచేయట్లేదన్నారు. రాష్ట్రంలో ఎక్కడ నుండి పోటిచేసినా ఓడిపోవడం ఖాయం అని అభివర్ణించారు. కేసీఆర్ పాలనను అంతమొందించే రోజులు దగ్గరపడ్డాయని, బిఆర్ఎస్ పార్టీ సముద్రంలో మునిగిపోయే నావలాంటిదని అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి 80సీట్లు రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎస్టిసెల్ రాష్ట్ర కార్యదర్శి గుగులోతు వెంకట్‌నాయక్, ఓబిసి జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి పద్మజవెంకటేశ్వర్లు, ఓబిసి పట్టణ అద్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, రవినాయక్, శంకర్‌నాయక్, కిషన్‌నాయక్, యుగేందర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మామిళ్ల రాజెందర్ జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన టిఎన్‌జివోస్ నాయకులు



**వరంగల్ ప్రభాతవార్త మే 14:**

టిఎన్‌జివోస్ రాష్ట్ర అధ్యక్షులు మామిళ్ల రాజెందర్ జన్మదిన వేడుకలు వరంగల్ జిల్లా టిఎన్‌జివోస్ నాయకుల ఆద్వర్యంలో ఆదివారం నగరంలోని అతిధి అనాధ ఆశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్‌కిషన్, జిల్లా కార్యదర్శి గాజె వేణుగోపాల్ పాల్గొని కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఉధ్యోగుల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ టిఎన్‌జివోస్ సంఘానికి రాష్ట్రంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. వారి హయాంలో ఉధ్యోగుల సమస్యలు ఒక్కొటి పరిష్కారం అవుతున్నాయని వారు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌జివోస్ రాష్ట్ర నాయకులు వేముల వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి పాలకుర్తి సదానందం, సహా అధ్యక్షులు లావుడియా హేమానాయక్, సహాయ కార్యదర్శులు తోట చందర్ రావు, ధుర్గారావు, గంగాధర్, వెటర్నీ ఫోరం కార్యదర్శి సతీష్, మార్కెట్ ఫోరం నాయకులు శివ, యూనియన్ నాయకులు చిరంజీవి, శంకేసి రాజేశ్, గణేశ్, భరత్, ఆశ్రమ నిర్వాహకురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణాలో భద్రత కరవైన ఉద్యోగులు




### ములుగు ఎమ్మెల్యే సీతక్క

**గూడూరు, మే 14, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో ఉద్యోగులకు భద్రత కరవైందని, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బ్రతుకులు బాగుపడతాయని భావించిన ఉద్యోగులకు ప్రభుత్వ మొండి వైఖరి వల్ల నిరాశ నిస్పృహలే మిగిలిపోయయాని ములుగు ఎమ్మెల్యే, ఎఐసిసి మహిళా కార్యదర్శి డాక్టర్ సీతక్క అన్నారు. గూడూరులో ఐకెపి విఓఎలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆదివారం స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులతో కలిసి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న విఓఎలకు తన పూర్తి సంఘీభావం ప్రకటించారు. తెలంగాణ ప్రతే ్యక రాష్ట్రం ఏర్పడితే తమ ఉద్యోగాలకు భద్రత లభిస్తుందని, మెరుగైన జీవితాలు గడపవచ్చని భావించిన రాష్ట్ర ప్రభుత్వంలో పని చేస్తున్న వివిధ విభాగాల ఉద్యోగులు ఆశ పడ్డారని, కాని ప్రస్తుత పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయన్నారు. తమకు న్యాయం చేయాలని కోరుతున్న ఉదో ్యగుల గొంతులను బలవంతంగా నొక్కేసే పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నిన్నటి వరకు తమ సర్వీసులు రెగ్యులర్ చేయాలని సమ్మె బాట పట్టిన జూనియర్ పంచాయతి కార్యదర్శులను బెదిరించి, భయపెట్టి వారు విధుల్లో చేరే విధంగా వ్యవహరించారన్నారు. తమను సెర్ప్ ఉదో ్యగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని కోరుతూ ఐకెపి విఓఎలు చేస్తున్న సమ్మెను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా సేవలందిస్తున్న తమకు కనీస వేతనాలు చెల్లించాలని, ఉదో ్యగ భద్రత కల్పించాలని చేస్తున్న డిమాండ్స్ న్యాయమైనవేనన్నారు. 28 రోజులుగా విఓఎలు చేస్తున్న సమ్మెను పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వెంటనే విఓఎలను చర్చలకు పిలిచి విఓఎల డిమాండ్లను పరిష్కరించాలని సీతక్క డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా విఓఎలు సీతక్కకు వినతిపత్రం అందజేసారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, జిల్లా మహిళా అధ్యక్షురాలు నూనావత్ రాధ, పిఎసిఎస్ వైస్‌చైర మ్‌న్ వేం శ్రీనివాస్‌రెడ్డి, యాకుబ్‌పాషా, బుడిగె సతీష్‌గౌడ్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీష్

**భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 14:**

మండల కేంద్రంలోని ముల్కనూర్ గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించారు. ముల్కనూర్ గ్రామ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శనిగరం సదానందం కుమార్తె వివాహానికి ముఖ్య అతిదిగా పాల్గొని వివాహం ఆద్యంతం వారి కుటుంబంతో ఆనందంగా గడిపాడు. ఈ వేడుకలకు జడ్పిటిసి వంగ రవి, ఎంపిపి జక్కుల అనిత రమేశ్, ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మారపాటి మహెందర్



రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుల కార్యదర్శులు, కార్యకర్తలు అతితరులు పాల్గొన్నారు.



## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కందాళ

**ఖమ్మం (రూరల్), మే 14, ప్రభాతవార్త :**

ఖమ్మం రూరల్ మండలం కొండాపురం గ్రామంలో డీసీఎంఎస్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉమావేణుగోపాల్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్

-మండలంలో సుమారు కోటి రూపాలయల అంచనా వ్యయంతో 23 సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్.రేగా





**మణుగూరు రూరల్,మే 14 ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అభివృద్ధికి కేరాఫ్‌గా నిలుస్తోందని. 100 కోట్ల నిధులతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలంగాణ ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,పినపాక శాసన సభ్యులు రేగాకాంతారావు అన్నారు. ఆదివారం మణుగూరు మండల కేంద్రం సమితిసింగారం పంచాయితీలోని పలు గ్రామాలలో బైక్‌పై విస్తృతంగా పర్యటించారు. రాజీవ్‌గాంధీ నగర్, అశోక్‌నగర్, పూజారినగర్,ఎాగు మల్లారం, వెంకటపతినగర్, గ్రామాలలో సుమారు కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపనలు చేశారు. గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతే లక్ష్యంగా సీఎం కేసిఆర్ పాటుపడుతున్నారని..పల్లెల్లో కోట్లాది రూపాయలు కేటాయంచి మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తునా ్నరన్నారు. ప్రతి గ్రామాల్లో నిధులు కేటాయించి సిసిస రోడ్ల,మురుగు కాలువల నిర్మాణంతో పాటు మంచినీటి సౌకర్యం, కులసంఘాల భవనాలు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రతి ఇంట్లో సిఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు, లబ్ధిదారులు న్నారన్నారు. అభివృద్దే ధ్యేయంగా పని చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి ప్రజలం దరూ అ్డగా నిలవాలని కోరారు. ఈ అభివృద్ధి కార్యక్రమంలో ఎంపిపి కారం. విజయకుమారి, జడ్పీటిసి పోశం నర్సింహారావు, అడప అప్పా రావు, సొసైటీ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, ముత్యం బాబు, జావిద్‌పాష, వట్టం రాంబాబు, యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కోతులకు ఆహారం ఏర్పాటు



**పాల్వంచ అర్బన్, మే 14 – ప్రభాతవార్త:**

హనుమాన్ జయంతి సందర్భంగా అడవుల్లో కోతులకు అరటిపండ్లు, శనగలు పంచి పెట్టారు భక్తులు. పాల్వంచకు చెందిన బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, ఎర్ర శ్రీనివాసరావు, బోగిని శ్రీను, నిట్ట దేవదానంలు వినూత్నంగా ఆలోచించి కోతులకు ఆహారం అందించి తమ భక్తిని చాటుకున్నారు.



## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే హరిప్రియ నాయక్

**ఇల్లెందు రూరల్, మే 14 – ప్రభాతవార్త:**

మండలంలోని మసివాగు పంచాయతీ తండాలోని నూతన వధూవరులను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆశీర్వదించారు. గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను గురించి తెలుసుకున్నారు. రోడ్లు, వీధిలైట్ల సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కారర్యక్రమంలో మసివాగు సర్పంచ్ ముక్తి కృష్ణ ప్రమోద్, ఎంపీటీసీ, స్థానికులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం, పాల్వంచలో గడల పర్యటన

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు





**కొత్తగూడెం, మే 14 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం, పాల్వంచ మండలం, పట్టణాల్లో హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు విస్రృతంగా పర్యటించారు. హనుమాన్ జయంతి సందర్భంగా బసవతారక కాలనీ హనుమాన్ గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తగూడెం సింగరేణి హెడ్డాఫీస్ సాయిబాబా గుడిని దర్శించుకొని పూజలు చేశారు. భక్తులకు అల్పాహారాన్ని ప్రారభించారు. అన్నదానం చేశారు. ఇటీవల కరెంట్ షాక్‌తో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న సింగభూపాలెం ప్రవీణ్‌ని పరామర్శించారు. హెచ్‌ఎం టీవీ రిపోర్టర్ కృష్ణంరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తగూడెం, సుజాతనగర్ పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## దాసాంజనేయస్వామి వారి ఆలయంలో లక్ష తమలపాకులతో సహ్రస నామార్చన



-భారీగా తరలివచ్చిన భక్తజనం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్వామి వారికి లక్ష తమలపాకులతో సహస్ర నామార్చన పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ వేదపండితులు ఆరుట్ల రాజగోపాలాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకాలు, సింధూర లేఖన, రజిత పుష్పార్చన, లక్ష తమలపాకుల సహస్ర నామార్చన, అన్నదాన కార్యక్రమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయం నందు స్థానిక మహిళ భక్తులచే హనుమాన్ చాలీసా పారాయణం, 11 పర్యాయాల పారాయణంను ఆలపించారు. శ్రీరామరక్ష స్తోత్రం భక్తులను అలరించాయి. భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఆలయ ప్రాంగణం జై శ్రీరాం జైజై శ్రీరాం అంటూ జై హనుమాన్ అంటూ మారుమ్రోగింది. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు దాసాంజనేయ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు శిరపు వీరరాఘవరెడ్డి, గుడ్ల తాతారావు, టీటీడీహెచ్‌డీపీపీ ధర్మాచార్య పిలకా నాగేందర్‌రెడ్డి, కాగితాల సత్యనారాయణరెడ్డి, గుడ్ల సుధాకర్‌రెడ్డి, దల్లి హరిబాబు, పంపన శివరావు, గుడ్ల శ్రీనివాసరెడ్డి, గ్రామపెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం పోసింది దైవం ఐతే.. ప్రాణం మోసింది అమ్మ...

- మాతృదినోత్సవం రోజున అమ్మకు అన్ని తానై అమ్మ రుణాన్ని తీర్చుకుంటున్న ఓ దీన గాధ



**చంద్రుగొండ, మే 14 – ప్రభాతవార్త:**

సృష్టిలో ప్రాణం పోసేది దేవుడైతే ఆ ప్రాణాన్ని మోసింది అమ్మ. అలాంటి అమ్మ రుణం తీర్చుకోవాలంటే అదృష్టం కూడా ఉండాలి ఒక వేళ ఉన్న ఆ రుణాన్ని ప్రస్తుత సమాజంలో మనుషులు వాటాల వారీగా పంచుకుంటున్న ఈ రోజుల్లో సరిగా ఓ మతి స్థితిమితం లేని ఓ కొడుకు తన తల్లికి అన్ని తానై సేవలు చేస్తూ తన ప్రాణాన్ని మోసిన తన తల్లి రుణాన్ని మాతృదినోత్సవం జరుపుకొన్న మతిస్థిమితం లేని నరసింహారావుపై ప్రత్యేక కథనం... వివరాల్లోకి వెళితే... చంద్రుగొండ మండలం వెంకట్యాతండా గ్రామ పంచాయతీ వంకనంబర్ గ్రామానికి చెందిన బొర్ర భద్రమ్మ, వెంకటేశ్వర్లుకు ఐదుగురు సంతానం అందులో ముగ్గురు అమ్మాయిలు ఇదనదరు అబ్బాయిలు అందరిలో పెద్దవాడైన నరసింహారావు పుట్టుకతోనే వింత ఆకారంతో పెరిగిన కొద్ది మతిస్థిమితం సరిగా లేకుండా ఉండటంతో ఆ తరువాత మిగిలిన నలుగురికి వారికున్న దంతా అమ్మి ఓ ఇంటి వారిని చేసిన భద్రమ్మ తన కొడుకు నరసింహారావుకు అన్ని తానై ఇప్పటి వరకు 40 సంవత్సరాలకు పైగా సేవలు చేస్తూ నరసింహారావు వస్తున్న పెన్షన్ తోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్న క్రమంలో గత మూడు నెలల క్రితం భద్రమ్మకు హటాత్తుగా పక్షవాతం రావడంతో తల్లి కొడుకుని చూసి ఏడ్చి తల్లినే నమ్ముకొని ఉన్న నరసింహారావుకు మంచానికే పరిమితమైన తన తల్లిని బితనతర చూపులు చూసిన నరసింహారావును చూసిన గ్రామస్తులు కంటతడి పెట్టుకుంటున్నారు. ఇరువూరు చెరో మంచానికే పరిమితం కావడంతో ఇద్దరిని ఓ పాకలో ఉంచిన భద్రమ్మ భరనత వెంకటేశ్వర్లు తను ఆరోగ్యం కూడా సరిగా లేకపోవడంతో కొడుకు పెన్షన్‌తోను గ్రామాల్లో ఎవరైనా సహకరిస్తే కాలం వెళ్లదీస్తున్నట్లు తెలుపుతూ నేను లేని సమయంలో తన తల్లిని నరసింహారావు చూసుకుంటున్నాడు అంటూ కన్నీటి పర్యంతమైనారు. పూర్తిగా మంచానికే పరిమితమైన తన తల్లికి అన్ని తానై సేవలు చేస్తూ తనకు జన్మనిచ్చిన తల్లి రుణాన్ని తీర్చుకుంటున్న నరసింహారావు సైతం మాతృదినోత్సవం సందర్భంగా తన తల్లికి తన కోసం తెచ్చిన ఆహారాన్ని తల్లికి తినిపించడంతో ఆ తల్లి మనసులో బాధని దిగమింగుతూనే తన కొడుకు కోసం ముఖంలో ఆనందాన్ని కనపరుస్తూ తన కొడుకుని మనసారా దీవిసూనత తన అమ్మతనాన్ని చాటుకున్న భద్రమ్మ ముఖంలో ఆనందాన్ని ఇలాగనే చూడాలంటే ప్రభుత్వంతో పాటు మనస్సు మహారాజులు ఎవరైనా తనకు తన కొడుకు మ ప్రాణాలు ఉన్నంత వరకైనా ఆదుకోవాలని మాతృదినోత్సవం రోజున ఆ మాతృమూర్తి వేడుకుంది. భద్రమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలని మనమంతా కోరుకుందా...

## సిఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించనున్న శాసన సభ్యులు భగత్ కుమార్

గుర్రంపోడ్, మే 14, ప్రభాతవార్త:
నేడు ఉదయం 10 గంటలకు గుర్రంపోడ్ మండలంలోని మోడల్ స్కూల్లో సిఎం కప్ క్రీడా పోటీలను ఎమ్మెల్యే నోముల భగత్ ప్రారంభించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం యువ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించడానికి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ పోటీలలో యువకులు పాల్గొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకుంటున్నాము. ఈకార్యక్రమానికి మండలంలోని ఎంపిపి, జెడ్పిటిసి, వైస్ ఎంపిపి, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, మండల కమిటీ నాయకులు, ఉద్యమకారులు, మహిళామణులు, అన్ని అనుబంధ సంఘాల మండల నాయకులు, అన్ని గ్రామాల గ్రామ శాఖ కమిటీలు, రాష్ట్ర,జిల్లా, మండల నాయకులు, క్రీడాకారులు, యువకులు, ప్రతిఒక్కరూ పాల్గొనవలసిందిగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి కోరారు.

## నేడు చీఫ్ మినిస్టర్స్ క్రీడా పోటీలను విజయవంతం చేయాలి

### -మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి


మిర్యాలగూడ రూరల్, మే 14 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధ్వర్యంలో నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్స్ కప్ 2023 ఆట పోటీలో పాల్గొనడానికి ఆసక్తి ఉన్న క్రీడాకారుల బృందాలు తమ పేర్లు నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అవంతీపురం ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించే క్రీడలు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 15 నుండి 17 వరకు మండలస్థాయిలో అథ్లెటిక్స్, ఫుట్‌బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వయస్సు 15 నుండి 36 సంవత్సరాల మధ్య ఉన్న స్త్రీ,పురుషులు బృందాలుగా ఈ పోటీలో పాల్గొనడానికి అర్హులన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

### -ఎమ్మెల్యే భాస్కర్‌రావు, చైర్మన్ భార్గవ్‌లు ప్రత్యేక పూజలు

మిర్యాలగూడ రూరల్, మే 14 ప్రభాతవార్త



హనుమాన్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అదివారం నియోజకవర్గ వ్యాప్తంగా భక్తులు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుంచే అంజనేయస్వామి ఆలయాలకు భక్తులు బారులు తీరారు. వేదపండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. పట్టణంలోని శివాలయం వీధిలో ఉన్న భక్తంజనేయ ఆలయంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌లు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ అధ్వర్యంలో వేలాది మంది భక్తులకు అన్నదానం చేశారు. గోన అనిల్‌రావు అధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎన్ఎస్‌పి క్యాంపు రామాలయం నుండి పట్టణంలోని ప్రధాన వీధుల్లో భారీ శోభయాత్ర నిర్వహించగా పోలీసులు బందోబస్తు చేపట్టారు.

## బెస్ట్ యాక్టర్‌గా బెల్లాల కోటేష్ ఎంపిక

చండూరు,14మే,ప్రభాతవార్త:



చండూరు అంగడిపేట మున్సిపాలిటీకి చెందిన బెల్లాల కోటేష్ జూనియర్ ఆర్టిస్ట్‌గా బెస్ట్ అవార్డుకు ఎంపిక అయ్యారు. ఆదివారం రవీంద్రభారతిలో జరిగిన ఫంక్షన్‌లో నంది అవార్డు ప్రముఖ చిత్ర కళాకారులనుండి అందుకున్నారు. ఈ సందర్భంగా కోటేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పాత్రలు చేసి ఉత్తమ అవార్డు తీసుకునేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకున్న సందర్భంగా నకిరేకల్ ప్రధాన చౌరస్తాలో సంబురాలు

నకిరేకల్, మే 14, ప్రభాతవార్త :
కర్ణాటకలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకున్న సందర్భంగా నకిరేకల్ ప్రధాన చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణా సంచాలు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబురాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు వేదాసు శ్రీధర్ హాజరవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో ఎవరూ ఊహించని విధంగా కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీ సాధించిందన్నారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు రాహుల్ గాంధీ పాదయాత్ర చేసి పేదల కష్ట సుఖాలను గుర్తించారన్నారు. పాదయాత్ర అనంతరం కర్ణాటకలో ఇది తొలివిజయం అన్నారు. మోదీ ప్రభుత్వం పేద ప్రజలను అనగదొక్కడమే కాకుండా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన రాహుల్ గాంధీ కుటుంబంపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. ఈ ఎన్నికతో బిజెపి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారం చేజిక్కించుకుంటుందని అలాగే నకిరేకల్ నియోజకవర్గం కూడా కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గునగంటి రాజుగౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొంబాయి శ్రీను, పులిగిల్ల శంకర్ మరియు యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు శంకరయ్య, రవి, పందిరి, రవి, శివ, వెంకట్, రాజు, ప్రసాద్, మహేష్, సురేష్, నరేష్, ఆనంద్, అఫ్జల్, రాము, చంటి, మల్లేష్, చంటి, సీనియర్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలు అండగా ఉండాలి

### -మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

ఐలాపురం(మిర్యాలగూడ రూరల్), మే 14 ప్రభాతవార్త
ప్రజా హక్కులకై పోరాడే కమ్యూనిస్టు పార్టీలకు ప్రజలు అండగా ఉండాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో పలువురు సిపిఎంలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర గమనాన్ని గమనిస్తే సామాన్యులకు అండగా నిలబడి వారి సమస్య పరిష్కారానికి పాలకులతో కలబడి ఎదురొడ్డిన పార్టీ కమ్యూనిస్టు పార్టీనని పేర్కొన్నారు. దేశంలో ఫాసిస్టు విధానాలు అవలంబిస్తూ మనుషుల మధ్య మత చిచ్చురేపుతున్న బిజెపిని ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టి రాజ్యాంగ పరిరక్షణకు జరిపే పోరాటంలో ప్రజలు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం



రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, బాబునాయక్, నాగేశ్వర్‌రావు, హనుమానాయక్, వెంకటేశ్వర్లు, సాయన్న, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐ అనిల్‌కుమార్‌యాదవ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలి

### -మిర్యాలగూడ యాదవ సంఘం డిమాండ్


మిర్యాలగూడ క్రైం, మే 14 ప్రభాతవార్త
ఎస్ఐ అనిల్‌కుమార్‌యాదవ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని పట్టణ యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం స్థానికంగా మిర్యాలగూడ యాదవ సంఘం భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్‌లు మాట్లాడుతూ బస్సు ప్రయాణంలో తన భార్యతో దురుసుగా వ్యవహరించిన మహిళ విషయమై అనిల్‌కుమార్‌యాదవ్‌ను సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. జరిగిన ఘటనపై విచారణ జరపకుండా ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాయడం సరైంది కాదని, తక్షణమే సస్పెన్షన్ ఎత్తివేసి విధుల్లో చేర్చుకోవాలని కోరారు. సస్పెన్షన్ ఎత్తేసే వరకు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం



ప్రచార కార్యదర్శి దారం మల్లేష్‌యాదవ్, జిల్లా నాయకులు గుడిపాటి వెంకటేశ్వర్లు, జువ్వాజి సత్యనారాయణయాదవ్, డివిజన్ అధ్యక్షులు చిమట ఎర్రయ్యయాదవ్, యువజన సంఘం ప్రధానకార్యదర్శి గంగుల బిక్షంయాదవ్, బచ్చనబోయిన మహేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.10లక్షలతో మోత్కూరు శాఖ గ్రంధాలయ అదనపు భవనానికి శంకుస్థాపన

మోత్కూరు ప్రభాతవార్త:
మోత్కూరు శాఖ గ్రంధాలయం అదనపు భవనం హాల్ నిర్మాణానికి తుంగుర్తి శాసనసభ్యులు డాక్టర్ గాధారి కిశోర్‌కుమార్ శంకుస్థాపన చేసారు. రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి ఆయిల్ ఫెడ్ సంస్థ రూ.10 లక్షలతో మంజూరు చేసిన పనులను రాష్ట్ర అయిల్ ఫెడ్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయం అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తానన్నారు. గ్రంధాలయంలోని పుస్తకాలను పరిశీలించారు. అందుబాటులో ఉన్న పుస్తకాలు, గ్రంధాలయానికి వచ్చే పాఠకుల సంఖ్య వివరాలు అడిగారు. నేటి యువత, విద్యార్థులు, విద్యావంతులు గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రీ మేఘా రెడ్డి, వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్‌రెడ్డి, గ్రంధాలయ చైర్మన్ కోమటి మత్స్యగిరి, మదర్‌డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, కౌన్సిలర్లు కళ్యాణ్ చక్రవర్తి, లెంకల సుజాత, దబ్బెటి విజయ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్, రైతు మండల కో ఆర్డినేటర్ కొండ సోంమ్మల్లు, కల్వల ప్రకాష్ రాయుడు, గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, జంగ శ్రీను, కందుల విక్రాంత్, కంచర్ల క్రాంతిరెడ్డి, తిరుమలేశు, పరమేష్, ప్రవీణ్, ఎండి.అయాజ్, మున్సిపల్




కో ఆప్షన్ సభ్యులు గణగాని నరసింహ, పొలినేని ఆనందమ్మ, ఎండి.శాహన, గ్రంధాలయ వైస్ చైర్మన్ పోలినేని స్వామి రాయుడు, డైరెక్టర్లు అన్నందాసు రామలింగం, దొంతోజు శ్రీనివాస్, నిలిగొండ కృష్ణ, దేవరపల్లి నర్సిరెడ్డి, లైబ్రరీ ఇంచార్జీ చిలకమర్రి బాబుచారి, నాయకులు బయ్యని పిచ్చయ్య, రఘుపతి, పురుగుల మల్లయ్య, నల్ల ప్రభాకర్, బలెంల మధు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మల్లం అనిత, కట్ట ఇంద్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వేసవి సేలువులోనే పదోన్నతుల ప్రకియ పూర్తి చేయాలి

**- టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి**




**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పాఠశాలలు పునఃప్రారంభంలోపు ఉపాధ్యాయిల పదోన్నతులు నిర్వహించి, నోటిఫికేషన్ ఇవ్వాలని టిపిటిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్ల అధ్యక్షుడు దోర్నాల భూపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. అదివారం శివనగర్ పాఠశాలలో టిపిటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఉపాధ్యాయిల బదిలీ జిఓపై హైకోర్టు స్టే కొనసాగుతున్నందున మొత్తం ప్రకియ నిలిచిపోయిందన్నారు. వేలది పోస్టుల ఖాళితో విద్యా సంవత్సరం అస్తవ్యస్తంగా నడుస్తుందని, పదోన్నతులు, నియామకాల ద్వారానే ఖాళి పోస్టులు భర్తి చేయాలి అన్నారు. హైకోర్టు తీర్పు వచ్చే లోగా తాత్కాలిక ప్రాతిపదికన పదోన్నతులు చేపట్టాలని అన్నారు. ఐదు రాష్ట్రలలో సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విదానం అమలు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ లో బిఆర్ఎస్ పార్టీ పాత పెన్షన్ అమలు చేయాలని అన్నారు. యాజమాన్యాల ఉపాధ్యాయిలకు నెల మొదటి తేదిన వేతనాలు ఇవ్వాలని, ట్రెజరిల్లో ఆమోదం పొంది ఏడిదిగా ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్ని వెంటనే మంజురు చేయాలని అన్నారు. సమస్యల పరిష్కరం కొసం రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయ సంఘలన్ని జెఎసిగా ఏర్పాడి ఐక్యాంగా ఉద్యమించే అవకాశం ఉందని అన్నారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి దూమల రఘునాథ్ రెడ్డి, మల్లారపు పురుషోత్తం, రవీందర్, భాస్కర్, హన్మండ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయత కలబోసుకున్న కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి

## గురువుల సమక్షంలో శిష్యులకు ఘన సన్మానం

*కోదాడ రూరల్, మే 14 ప్రభాతవార్త*



కోదాడ ఆత్మీయ ప్రవాస సమితి సమావేశం ఆదివారం హైద్రాబాద్‌లో ఘనంగా జరిగింది. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో కోదాడ ప్రాంతానికి చెంది హైద్రాబాద్‌లో స్థిరపడిన వారందరూ సమావేశమై ఆ ప్రాంతానికి చెందిన ఉన్నతాధికారులను ఘనంగా సన్మానించారు. సంగోజు నాగాచారి అధ్య క్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా శ్రీరామకవచం వెంకటేశ్వర్లు, మ ంత్రి ప్రగడ భరతారావు, డాక్టర్ జాస్తి సుబ్బారావులు హాజరు కాగా కోదాడ ప్రాంతానికి చెందిన వివిధ శాఖల్లో ఉన్నతాధికారులుగా పనిచేస్తున్న ఐఅం ‾టిఎస్ బరా ్మవత్ నాగ్యా, ఐపిఎస్‌లు నంద్యాల కోటిరెడ్డి, దారావత్ జానకి, కొల్లు సురేష్‌కుమార్, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ కోట తిరుపతయ్య, రిటైర్డ్ ఐఎఎస్ డాక్టర్ ఎంవి రెడ్డి, తెలంగాణ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ భట్టు రమేష్‌లను ప్రవాస సమితి సభ్యులు, ముఖ్య అతిధుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ ఎఎస్‌పి బుడిగె అంజయ్య, డిఎస్‌పి అమరగాని కృష్ణయ్య, దేవరశెట్టి నారాయణ రావు, వాల్‌బాల్ శ్రీనివాస్, గుండా నర్స య్య, ఇమ్మడి సురేష్, పమ్మి సుధాకర్‌రెడ్డి, కుక్కడపు సుధాకర్, సుంకు సతీష్, రాజశేఖర్‌రెడ్డి, ముంద్రా సాంబ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు, సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ కోదాడ ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని ముఖ్యంగా విద్యాలయాల అభివృద్ధికి పాటుపడడంతో పాటు విద్యావ్యాప్తికి కృషి చేయాలని కోరారు.

# కూచిపూడిలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

*కోదాడ రూరల్, మే 14 ప్రభాతవార్త*



మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ భక్త కోదండరామస్వామి, శ్రీ లక్ష్మీనర్సి ంహస్వామి, వానర మారుతి ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆలయ కమిటీ నిర్వాహకులు కందికొండ సాయిబాబా ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి తెల్లవారుజాము నుండే ఆలయ అర్చకులు వరప్రసాద్‌శాస్త్రి పంచామృతాభిషేకాలు, పుష్పాలంకరణ, ఆకు పూజ, హనుమాన్ హోమం వంటి పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఇక్కడ హనుమాన్ దేవాలయం స్వయంభుగా కొలువు తీరడంతో భక్తులు కోరుకున్న కోరికలు తీరుతాయని ప్రజల్లో పూర్తి నమ్మకం. ఆంధ్ర సరిహద్దున ఉండడంతో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు వేలాది మందిగా తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని దేవాలయ ప్రాంగణలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కాగా ఎర్రవరం పండు స్వామి కూచిపూడి గ్రామంలో హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపి ఇక్కడ ఆలయంలో సకల దేవతలు కొలువై ఉన్నారని భక్తులు కోరిన కోరికలు తీరుస్తారని వాక్కు చెబుతూ భక్తులను ఆశీర ్వదించారు. హైకోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఉష, డిప్యూటీ కలెక్టర్ ప్రమోదిని, హైకోర్టు న్యాయవాదులు పలువురు స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన ఆలయ కమిటీ నిర్వాహకులు కందికొండ సాయిబాబా దాతలతో కలిసి ప్రారంభించారు.

# బాప్టిస్టు చర్చిలో ఘనంగా మాతృమూర్తుల దినోత్సవం

*కోదాడ టౌన్, మే 14 ప్రభాతవార్త*



పట్టణంలోని నయానగర్‌లోని బాప్టిస్టు చర్చిలో ఫాస్టర్ వి. యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాస్టర్ యేసయ్య మాట్లాడుతూ మానవ మనుగడకు తల్లి దేవుడు అనుగ్రహించిన గొప్ప వరం అని, తల్లి తన బిడ్డలను ఎన్ని కష్టాలు వచ్చినా కడుపులో దాచుకుని బిడ్డల సంక్షేమం కోసం తనను తాను త్యాగం చేసుకుంటూ పిల్లలను పోషించి చదివించి, భయభక్తులు నేర్పించి సమాజంలో గొప్ప వ్యక్తులుగా తీర్చిదిద్దాలని తల్లి యొక్క గొప్ప ఉద్దేశ్యమై ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరు తల్లి మనస్సు ను అర్థం చేసుకుని తల్లిని నిర్లక్ష్యం చేయకుండా తల్లి ఆశలు, ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ గొప్పవారిగా ఎదగాలన్నారు. ప్రార్థన అనంతరం స్త్రీ మూర్తులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఇంటర్, పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సి పాలిటీ క్రిస్టియన్ మైనార్టీ కోఆప్షన్ సభ్యురాలు వంటపాక జానకి ఏసయ్య, బొల్లికొండ కోటయ్య, బానోతు జగ్గునాయక్, కెవి ప్రసాద్‌బాబు, కళ్యాణ్‌బాబు, లలిత, మోజస్, మేరమ్మ, భాగ్యశ్రీ, ప్రమీల, సువార్త, బద్రీనాథ్, జావలి, హారిక, బన్నీ, అభిషేక్, ప్రణీత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌ఘడ్ ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వ యుద్ధ హెలికాప్టర్ల దాడిని నిలిపివేయాలి



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్ ఆదివాసులపై కేంద్ర ప్రభుత్వ యుద్ధ హెలికాప్టర్ల దాడిని నిలిపివేయాలని పౌర హక్కుల సంఘం తెలంగాణ సహాయ కార్యదర్శి మాదన కుమారస్వామి డిమాండ్ చేశారు. ఛత్తీస్‌ఘడ్ ఆదివాసీ ప్రాంతాల్లో సిఆర్‌పిఎఫ్, గ్రేహౌండ్స్, డిఆర్‌జి సరిహద్దు పారామిలటరీ బలగాలచే డ్రోన్ బాంబులు, వైమానిక దాడులు నిలిపివేయాలని పౌర హక్కుల సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 20న పెద్దపల్లిలోని మూన్ ఫంక్షన్ హాల్‌లో బహిరంగ సభను నిర్వహించన ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఆదివారం పెద్దపల్లిలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద సభ కరపత్రం, పోస్టర్‌ను పౌర హక్కుల సంఘం, తెలంగాణ ప్రజా ఫ్రంట్, దళిత లిబరేషన్ ఫ్రంట్ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా కమిటీ అధ్యక్షుడు శ్రీపతి రాజగోపాల్, ఉపాధ్యక్షుడు నార వినోద్, ఇసి మెంబర్లు బి.లక్ష్మణ్, మోటపలుకుల వెంకట్, రెడ్డి రాజుల సంపత్, జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, నాయకులు పులిపాక రవీందర్, మార్వాడి సుదర్శన్ తదితరులున్నారు.

## వెలమ సంక్షేమ మండలి

# సర్వసభ్య సమావేశం



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా వెలమ సంక్షేమ మండలి సర్వసభ్య సమావేశం అదివారం పద్మనాయక కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిక్కల రామరావు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు స్కాలర్ షిప్‌లను అందజేయడం జరిగిందన్నారు. అకాల మరణం చెందిన వెలమ సంఘం సభ్యులకు ఫిక్స్ డిపాజ్ చేయడం జరిగిందన్నారు. వెలమ సంక్షేమ మండలి డివిజన్ స్థాయి నుండి జిల్లాకు విస్తరించినందుకు అన్ని ప్రాంతలకు ప్రాతినిత్యం కొరకు కార్యవర్గ సంఖ్యను పెంచుతూ అయా స్థానంలో నూతనంగా కోత్తంగా నియమాకం చేయడం జరిగిందన్నారు. వెలమ సంఘం భవన నిర్మాణ కొరకు తీర్మాణం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సభ్యులు పాపారావు, వేణుగోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ వైద్యుడు అవార్డు గ్రహీత అరవింద్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్లకు చెందిన క్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ నిపుణులు డాక్టర్ గడ్డం అరవింద్ హైదరాబాద్‌కు చెందిన ఏఐజి హాస్పిటల్ వారు ఉత్తమ వైద్యుడు అవార్డును అదివారం చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. హాస్పిటల్ వైద్య సేవలు అందిస్తు 60 గ్రామలలో గ్యాస్టిక్ సమస్యలపై నిర్వహించి వైద్య శిభిరాలలో అయన సేవల అందించారు. గ్యాస్టిక్ సమస్యలపై బాధపడుతున్న వారికి గ్యాస్టిక్ సమస్యపై అవగాహన సమస్య పరిష్కరినికి తీసుకోవల్సి న జాగ్రత్తలను వివరించారు.



# తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో జోష్

## మొదటి పేజి తరువాయి..



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని రాజకీయాలు ఆసక్తికరంగా తయారవుతున్నాయి. తాజాగా కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికలలో వచ్చిన ఫలితాలు దక్షణాది రాష్ట్రాలలో ప్రభావం చూపుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అయితే ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ తెలంగాణ ప్రాంతాలలో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ కోల్‌బెల్ట్ ఏరియాలలో ఈ ప్రభావం ప్రత్యేకంగా ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. సహజంగా ఈ ప్రాంతం మొత్తం కాంగ్రెస్ పార్టీకి లేదా కొన్ని ప్రాంతాలలో కమ్యూనిస్ట్ పార్టీలు బలపడి ఉన్నాయని చెప్పవచ్చు. ఆసిఫాబాద్ (కొమురం భీం) ప్రాంతం నుంచి పినపాక, సత్తుపల్లి వరకు మొత్తం 11 అసెంబ్లీ నియోజక వర్గాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా మరో పదకొండు అంటే దాదాపుగా 25 అసెంబ్లీ నియోజక వర్గాలు సింగరేణి కోల్‌బెల్ట్ ఏరియా పరిధిలోకి రావడమే గాకుండా సింగరేణి కార్మికుల ప్రభావం చూపుతుందని ఈ ప్రాంతంలోని రాజకీయ విశ్లేషకులు వాధిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 11 నియోజక వర్గాలలో ఆసిఫాబాద్ (కొమురంభీం), మంథని, భూపాలపల్లి, కొత్తగూడెం, ఇల్లందు కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ ఈ మూడు నియోజక వర్గాలలో టిఆర్‌ఎస్-బిఆర్‌ఎస్ పార్టీ గెలుపొందింది. ఇక రామగుండంలో ఆల్ ఇండియా పార్వర్డ్ బ్లాక్, సత్తుపల్లిలో తెలుగుదేశం పార్టీ ఇలా స్త్రుతం ఇతర పార్టీలలో గెలుపొందిన వారిని ఏదోరకంగా మభ్య పెట్టి వారికి గులాబీ రకండువా కప్పి కారెక్కించినంత మాత్రాన అంతా మనదే కారు పార్టీ అనుకుంటే ఫలితం మనం ఊహించని విధంగా రాదు అని అనువంతో చెప్పిన పాటాలు ఇక్కడ మనం గమనించాలి. ఎందుకంటే ఒక ఊరు నాయకుడు మారినప్పుడు ఆ ఊరు ప్రజలు లేదా ఓటర్లు నాయకుల మాట అనుసరించరని సహజంగా మనం ఎన్నో రకాల ప్రజల సమాచారం స్వయంగా చూము. ఒక ప్రాంతంలో ఒక పార్టీ గెలుపు మరో ప్రాంతానికి అనుకరణ కూడా కాదు. ఏ ప్రాంతం ప్రజల సమస్యలు ఆయా ప్రాంతాల భౌతిక అవసరాలకు అనుగుణంగా ఉంటాయి. కర్ణాకట రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో ఏకైక రాజకీయ పార్టీగా కాంగ్రెస్ పార్టీ గెలవడానికి అనేక కరాణాలు ఉన్నాయి. ఉదాహరణకు ఇదే కర్ణాటక ఎన్నికలలో 92 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక వృద్ధ నాయకుడు ఆరవసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అలాగని తెలంగాణ రాష్ట్రంలో కూడా అత్యధిక వయస్సు ఉన్న వారిని ఇక్కడ కాంగ్రెస్ పార్టీనో లేక మరో గుర్తింపు జాతీయ పార్టీ ఒక నియోజక వర్గంలో నిలబెట్టితే ఫలితం ఆశించిన విధంగా రాదు. ఎందుకంటే అక్కడి ప్రజల మనోభావాలను అర్థం చేసుకున్న నాయకుడిగా వారు ఆయనను గుర్తించారు. ఇక ఇక్కడ కూడా తెలంగాణ రాష్ట్రంలోని సింగరేణి కార్మిక వర్గం సమస్యలు ఒక తరహాలో ఉంటాయి. సింగరేణి కార్మికులు ఒకరకమైన ఆర్థిక పరిస్థితులు ఉంటాయి. దాదాపుగా వారి ఆలోచనలు కూడా అంతే ఉంటాయి. యాజమాన్యం అనుసరించే విధానాలపై వారిది ఉమ్మడి నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ఇంకొక విషయం ఏమిటంటే సింగరేణి కార్మికులలో మొదటి నుంచి కాంగ్రెస్ కల్చర్ అని కూడా చెప్పవచ్చు. కాస్త లౌకిక వాద ప్రజాస్వామ్యం ఎక్కువ కనిపిస్తుంది. ఇటీవల కాలంలో సింగరేణి కాలరీస్ సంస్థ రాజకీయ ప్రాబల్యం అతిగా కనిపిస్తుంది. ఈ కల్చర్ కార్మిక వర్గంలోకి చొచ్చుకుపోలేదని కూడా కార్మికులు భావిస్తున్నారు. సహజంగా సింగరేణి కార్మిక వర్గం మార్పులు కోరుతుంది. ప్రధానంగా కార్మికులకు కాంగ్రెస్ కల్చర్ దగ్గరగా ఉంటుంది. ఏది ఏమైన ఒక విషయాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేసాకనే ఆ అభిప్రాయాలు వెలుగులోకి ఇచ్చే వారిని పరిశోధకులు లేదా పరిశీలకుల అని గుర్తిస్తారు. అయితే ఇదేది ప్రామాణికం కాదని కూడా చెప్పవచ్చు. కానీ ప్రామాణికంగా లేదని కూడా కొట్టి పడేయలేము. ఏది ఏమైనా రానున్న అసెంబ్లీ ఎన్నికలలో అనేక నూతన మార్గాలను ఓటర్లు ఎంచుకునే అవకాశాలు ఉన్నాయని పలువురు భావిస్తున్నారు.

# రవీంద్రభారతీలో మనపల్లె టాలెంట్ యూట్యూబ్ ఛానెల్

## - టీంకు ఘనంగా సన్మానం



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** తెలంగాణ భాషా,సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషను,సంస్కృతి సాంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్న మనపల్లె టాలెంట్ టీంను దాని సిఈవో గడ్డం రాజారాం మోహన్‌రెడ్డిని పైడి జైరాజ్ ప్రివ్యూ థియేటర్,రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు.అలాగే వారి ఛానెల్ షార్ట్ ఫిల్మ్‌లను ప్రదర్శించారు.టీం సభ్యులతో ముఖాముఖీ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రేక్షకుల ప్రశ్నలకు సమాధానాలు ఇప్పించి తెలంగాణ సాంప్రదాయ కళలను,కళాకారులను గుర్తింపు నివ్వడమే మా ప్రభుత్వ ద్యేయమని నిర్వాహకులు టీం సభ్యులతో తెలుపగా మరిన్ని మంచి సందేశాత్మక లఘు చిత్రాలతో ప్రేక్షక దేవుళ్ల మెప్పు పొందుతూ ఈ సన్మానం మా బాధ్యతను మరింత పెంచిందని ఇలాగే ముందుకు దూసుకెళ్తామని మనపల్లె టాలెంట్ ఛానెల్ సీఈవో రాజారాం రెడ్డి తెలిపారు.తర్వాత జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లిలో ఆర్ఎంపి డా.తిరుపతి ప్రజలకు సేవలందిస్తూ మనపల్లె టాలెంట్ యూట్యూబ్ ఛానెల్‌లో నాకు నటించే అవకాశం వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ తెలంగాణ భాషా,సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ భాషను సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టినట్లు చూపిస్తున్న మనపల్లె టాలెంట్ టీంను దాని సీఈవో గడ్డం రాజారం మెహన్‌రెడ్డిని రవీంద్రభారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించినందుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీం సభ్యులు రజిని,స్రవంతి, జగదీష్, తీన్మార్ రాజు,మధు,నిమ్మల రాజు, ఆర్ఎంపి డాక్టర్ తిరుపతి,భూమన్న,మోతె శ్రీను,కోడి శ్రీను,తెలంగాణ ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ఇంచార్జీ తదితరులు పాల్గొన్నారు.

# జగతికి మూలం అమ్మ

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి

## - గోదావరిఖనిలో ఘనంగా మాతృ మూర్తులకు మహాపూజోత్సవం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** జగతికి మూలం అమ్మ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. మదర్స్ డేను పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో మాతృమూర్తులకు మహాపూజోత్సవంను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2023 మంది మాతృమూర్తులకు పాదాభిషేకం చేసి, వెండి నాణెలను అందజేశారు. ముందుగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తల్లి పాదాభిషేకం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ మతాలకు చెందిన మత గురువులచే ప్రారనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మాట్లాడుతూ సర్వం త్యజించి తన సంతానం బాగుండాలని కోరుకునేది అమ్మని అన్నారు. అమ్మే ఈ జగతికి మూలమని, ఇంకా గొప్పగా చెప్పాలంటే అమ్మ భాషకు అందని భావమని, ఎన్ని జన్మలైనా తీర్చుకోలేని రుణమని, కనిపించే దైవం అమ్మని, అందుకే అందమైన ప్రేమ అమ్మని, అలుపెరగని ఓర్పు అమ్మని, అంతులేని అనురాగం అమ్మని ఇలా అమ్మ గురించి చెప్పుకుంటే పోతే ఈ ప్రంచంలోనే అందమైన అద్భుతమైన పదాలన్ని అమ్మకే సొంతమని అన్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా, ఏ ప్రాంతంలోనైనా, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు మారుతాయో కానీ అమ్మ ప్రేమ మాత్రం అజరామజరమని అన్నారు. అందుకే మాతృ దినోత్సవం రోజున మాతృమూర్తులను సంతోష పెట్టేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు.మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, టిబిజికెఎస్ నాయకులు కెంగర్ల మల్లయ్యతోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిటి.స్వామి, నడిపల్లి మురళీధర్ రావు తోడేటి శంకర్ గౌడ్, అడ్డాల రామస్వామి, మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు కుమ్మరి శ్రీనివాస్, బాలరాజ్‌కుమార్, ఇంజపురి పులేందర్, దాతు శ్రీనివాస్, దొంత శ్రీనివాస్, బొడ్డు రవీందర్, క్రిష్ణవేణి, కుమ్మరి శారద పాల్గొన్నారు.

# నర్సాపూర్‌లో హనుమాన్ విగ్రహావిష్కరణ



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగడు మండలం నర్సాపూర్ గ్రామంలోని తంగేళ్ల రాములు కొండమ్మల కుమారుడు తంగెళ్ల సంతోష్ రజితలు సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన శ్రీ భక్తాంజనేయ విగ్రహాన్ని ఆదివారం వేద పండితుల మంత్రుచరల మధ్య హనుమాన్ భక్తులు గ్రామస్థుల సమక్షంలో విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భక్తులకు గ్రామస్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తంగేళ్ల స్వప్న కుమార్,సింగిల్ విండో చైర్మన్ గోపు భాస్కర్‌రెడ్డి,సర్పంచ్ మాజీ రాజేశం,కాట నారాయణలతో పాటు హనుమాన్ భక్తులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో వైభవంగా హనుమాన్ జయంతి



**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** శ్రీరామ నామం అనగానే గుర్తొచ్చేది ఆంజనేయుడు, రాముని కీర్తిని గుర్తు చేసిన గొప్ప భక్తుడని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేంద్రరెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర ఏసి రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించబడిన ప్రత్యేక పూజకు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. భగవంతుని కృప కటాక్షములతో వేదపండితుల ప్రత్యక్ష సుందరకాండ హనుమాన్ మహాయజ్ఞం నిర్వహించడం చాలా గొప్పవిషయమని, ఎన్నో బాధల నుండి విముక్తి కల్పించడం జరుగుతుందని తెలుపుతున్నాను. స్వామి జన్మ దినోత్సవమైన హనుమాన్ జయంతిని విశేషంగా ప్రాంగణంలోని ఆలయంలో స్థానమైన శ్రీ బాలహనుమాన్‌ని విశేషంగా వివిధ ద్రవ్యాలతో, పుష్పాలతో, పండ్ల రసాలతో వేదోక్తముగా నిర్వహించడం పూర్వ జన్మఫలితమని చెప్పారు. అదేవిధంగా ఆదివారం చివరి రోజు పురస్కరించుకొని స్వామివారికి నాగవల్లి, దశార్చన, హారతి, నిత్య స్థాపిక, శ్రీరామ హనుమాన్ కలశ ఆరాధనలు, నాగశాప విమోచన, అదిల్లి హృదయం, రావణ వధ్మ, పట్టాభిషేకం పర్వం మన్య సుక, రామ హనుమత్ మూల మంత, హనుమత్, పూర్ణాహూతి అత్యంత మహిమన్వితంగా నిర్వహించడం జరిగింది. దీక్షాపరులకు తీర్ధప్రసాద వితరణ, బిక్ష కల్పించామని, ఇతర భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని చెప్పారు. వేడుకలలో భాగంగా దీక్షాపరులు అలపించిన హనుమాన్ చాలీసా, ఆంజనేయుల దండకం, ఆంజనేయ భజనలు, రాముని శ్లోకాలు చాలా రమనీయంగా ఉన్నాయని చెప్పారు. ఈ ముగింపు కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, భక్తులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రైనింగ్ క్యాంప్‌కు అర్హత సాధించిన పారమిత విద్యార్థి

**కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:** ఈనెల 15 నుండి 22వ తేదీ వరకు వారం రోజుల పాటు ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రిక్కింగ్ క్యాంప్ వారి ఆధ్వర్యంలో తిరుపతి నిర్వహిస్తున్న ట్రైనింగ్ క్యాంప్‌కు పారమిత ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎ.సాయి షన్ముఖ్ విద్యార్థి అర్హత సాధించాడని పారమిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజి తెలిపారు. ఆల్ ఇండియా ఎన్‌సిసి ట్రిక్కింగ్ క్యాంప్ వారి ఆధ్వర్యంలో ప్రతి రోజు 20 కిలోమీటర్లు చొప్పున ఎన్‌సిసి విద్యార్థులకు వివిధ రకాల సాహసోపేతమైన శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ఈ సాహసోపేతమైన ట్రిక్కింగ్ క్యాంపుకు అన్ని రకాల అర్హత పరీక్షలో విజయం సాధించి తిరుపతిలో వారం రోజులపాటు నిర్వహించనున్న ట్రిక్కింగ్ క్యాంప్‌కు అర్హత సాధించిన సాయి షన్ముఖ్‌ను 9వ బెటాలియన్ సుభేదార్ మనోహర్ సింగ్ పారమిత పాఠశాలల అదినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రాకేష్, రశ్మిత, అనుకర్‌రావు, వినోదరావు, హను మంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవిత, ఎస్ఓడి తిరుపతి రావు, స్కాట్ మాస్టర్ రామ్‌సాయి పాల్గొన్నారు.

